# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 17, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




**ఖమ్మం, బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగి రెండు నెలలు పూర్తవుతుంది. ఫిబ్రవరి 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరగగా 13వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన సభ్యుల చేత అదే నెల 16వ తేదీన ప్రమాణస్వీకారం చేయించి చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎన్నికను పూర్తి చేశారు. ఈ ప్రక్రియ ముగిసి గురువారం నాటికి సరిగ్గా రెండు నెలలు పూర్తవుతుంది.అయినప్పటికీ నిబంధనల మేరకు ఆయా మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు వాటిని భర్తీ చేయలేదు .


# కో ఆప్షన్ ఎవరికో

- ఉమ్మడి జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు
- ఒక్కో మున్సిపాలిటీలో నలుగురికి అవకాశం
- త్వరలో నోటిఫికేషన్ విడుదల
- నాయకుల చుట్టూ ఆశావాహుల ప్రదక్షిణలు





2వ పేజీలో...



సాధారణంగా నిబంధనల మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ముగిసి నుండి 45 రోజుల్లోగా కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కొరకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను తుంగలో తొక్కినట్టు కనిపిస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మున్సి పాలిటీలకు,ఒక కార్పొరేషన్ కు ఎన్నికలు జరిగిన విషయం విధితమే. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, వైరా,సత్తుపల్లి, మధిర,కల్లూరు మున్సి పాలిటీలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు,అశ్వరావుపేట మున్సి పాలిటీలతోపాటు కొత్తగూడెం కార్పొరేషన్ కు ఎన్నికలు జరిగి నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి.ఈ ఏడుమున్సి పాలిటీలను కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో కైవసం చేసుకుంది. ఆ పార్టీకి చెందిన వారే చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఎన్నికయ్యారు.ఒక కొత్తగూడెం కార్పొరేషన్ లోనే సిపిఐ,కాంగ్రెస్ కలిసి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను పంచుకున్నాయి. పూర్తిస్థాయిలో కో ఆప్షన్ సభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎన్నికయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఆ పార్టీకి

# జావీద్‌కు కన్నీటి వీడ్కోలు



2వ పేజీలో...

**నివాళులు అర్పించిన మంత్రులు భట్టి, తుమ్మల ఆఖరి చూపు కోసం పోటెత్తిన నాయకులు, అభిమానులు..**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నేత మహ్మద్ జావీద్ అంత్యక్రియలు గురువారం ఖమ్మం నగరం లోని ఖిల్లాలో ముగిశాయి. ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్ జావీద్ స్వగృహం నుంచి అంతిమయాత్ర ప్రారంభమైంది. నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భౌతిక దేహాన్ని సందర్శకుల కోసం ఉంచారు. అక్కడ అభిమానులు పెద్ద ఎత్తున జావిద్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. అక్కడి నుండి ఖిల్లాలో మజీద్

# వ్యాపారుల మాయాజాలం





2వ పేజీలో...

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అనేది దేశంలో అనేక విడివిడి పన్నులను ఒకే పన్నులో విలీనం చేసేలా వచ్చిన పన్నుల వ్యవస్థ. దాన్ని 101వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద రాజ్యాంగ చట్టం 2016గా ప్రవేశపెట్టారు. జీఎస్టీ కౌన్సిల్, దాని చైర్మన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వస్తుసేవల పన్నును పరిపాలిస్తారు. జీఎస్టీ అన్నది భారతదేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నుల బదులు వస్తువులు, సేవల తయారీ, అమ్మకం, వినియోగాలపై విధించనున్న సమగ్రమైన పరోక్ష పన్ను. ఈ పద్ధతిలో జీఎస్టీనమోదిత వ్యాపారాలు తమ వాణిజ్య వ్యవహారాల్లో భాగంగా కొనుగోలు చేసే సాధారణ వస్తువులు, సేవలపై జీఎస్టీ విలువ మీద పన్ను మినహాయింపు పొందవచ్చు. అయితే కొంత మంది వ్యాపారాలు ఈ జిఎస్టీ కి ఎగనామం పెట్టేందుకు జీరో దందాను కొనసాగిస్తున్నారు.

- జీరో దందా... జీఎస్టీ ఎగనామానికి అండ..!!
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- కొనుగోళ్లకు బిల్లులు ఉండవు.. తెల్ల కాగితాలే బిల్లులు
- ప్రైవేట్ చార్టెడ్ అకౌంటెంట్లతో కుమ్మక్కు
- ఐటీ రిటర్న్స్ లో కూడా వ్యాపారుల గోల్ మాల్
- అధికారుల దృష్టి పెడితే భారీ కుంభకోణాలు వెలుగులోకి

# నర్సాపురంలో విషాదం

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



2వ పేజీలో...

**ములకలపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** మండలంలోని నర్సాపురం గ్రామంలో గురువారం చోటు చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన మేకపోతుల రవి, మల్లేశ్వరి దంపతుల చిన్న కుమార్తె జాహ్నవి(17) ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. అల్లారు ముద్దుగా పెరిగిన కుమార్తె..జాహ్నవి ములకలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటరీ మ్రిడియట్ చదువుతోంది.మొన్న వెలువడిన ఫలితల్లో కాలేజి ఫస్ట్

# పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో, ట్రాక్టరును ఢీ కొన్న లారీ
- ఇరువురు అక్కడికక్కడే మృతి
- ముగ్గురి పరిస్థితి విషమం



3వ పేజీలో...

# కో ఆప్షన్ ఎవరికో

## మొదటి పేజీ తరువాయి..

చెందిన పాలకవర్గాలే అధికారంలో ఉన్నారు కనుక ఆ పార్టీకి చెందిన వారే లాంచనంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది..

**నాయకుల చుట్టూ ప్రదక్షిణలు...**

కోఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కావాలనుకునే నాయకులు అగ్ర నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పట్టుగలిగిన ముగ్గురు మంత్రుల చుట్టూ నేతలు తిరుగుతున్నారు వారిని మచ్చిగ చేసుకునేందుకు నానా తండాలు పడుతున్నారు. అయితే ఎన్నికల సమయంలో అగ్ర నాయకులు కొంతమంది కార్యకర్తలకు హామీలు ఇచ్చి ఉన్నారు. వార్డులలో పోటీ చేసేందుకు రిజర్వేషన్ అనుకూలంగా రాకపోవడంతో ఆయా కార్యకర్తలకు అగ్ర నాయకులు హామీలు ఇచ్చి ఉన్నారు. అలాంటి వారికి కో ఆప్షన్ పదవులు ఇచ్చే అవకాశం ఉంది.

**నలుగురికి అవకాశం**

కో ఆప్షన్ పదవులు త్వరలో భర్తీ కానున్న నేపథ్యంలో ఎంతమందికి అవకాశం కల్పిస్తారో అన్న చర్చ సాగుతుంది. సాధారణంగా ఒక మున్సిపాలిటీ పరిధిలో నలుగురికి కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు ఒక్క కార్పొరేషన్‌లో మొత్తం 32 కోఆప్షన్ పదవులు భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. నిబంధనలు ప్రకారం మైనారిటీ కోటాలో ఇద్దరితోపాటు గతంలో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో వార్డ్ మెంబర్‌గా కానీ,కౌన్సిలర్‌గా పని చేసిన వారికి అవకాశం దక్కే అవకాశం ఉందని తెలుస్తుంది..

**కో ఆప్షన్ సభ్యులు కావాలంటే.....**

మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల ఎంపికలో పలు నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ఒక మున్సిపాలిటీ పరిధిలో నలుగురు సభ్యులను నియమించిన పక్షంలో వారిలో పరిపాలన అనుభవం కలిగిన వారికి రెండు పోస్టులను కేటాయిస్తుండగా అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి . కోఆప్షన్ పోస్టుకు దరఖాస్తు చేసేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఓటర్ జాబితాలో రిజిస్టర్ అయి ఉండటంతో పాటు 21 ఏళ్లకు తగకుండా వయసు కలిగి ఉండాలి. మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ మొదలుకొని వార్డు సభ్యుల వరకు ఎందులోనైనా ఐదు సంవత్సరాలకు తగ్గకుండా పాలన సాగించి ఉండాలి.అలాగే మైనారిటీ వర్గానికి చెందిన వారికి మరో రెండు పోస్టులను కేటాయిస్తారు. అందులో కూడా ఒక పోస్టును మహిళకు రిజర్వ్ చేసే అవకాశం ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లేదా పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేసే గెజిటెడ్ అధికారి హోదాలో రిటైర్ అయిన ఉద్యోగులు, అలాగే ఐదేళ్ల కన్నా తక్కువ కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యుడుగా పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులకు కో ఆప్షన్ సభ్యుల పదవికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల లోని సర్పంచి,ఉపసర్పంచి,వార్డు సభ్యులుగా ఐదేళ్ల పనిచేసిన ప్రజాప్రతినిధులు కూడా అర్హులే...

# వ్యాపారుల మాయాజాలం

## మొదటి పేజీ తరువాయి..

**జీరో దందా... జీఎస్టీ ఎగనామానికి అండ..!!**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం తో పాటు పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం, పట్టణంలో కొంత మంది వ్యాపారులు 'జీరో దందా' పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయల టర్నోవర్ చూపాల్సిన చోట కొనుగోళ్లకు సరైన బిల్లులు లేకుండా తెల్ల కాగితాలపై నకిలీ లావాదేవీలు నమోదు చేస్తున్నట్టు సమాచారం. జీఎస్టీ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ పన్ను ఎగవేతకు పాల్పడుతున్న ఈ వ్యవహారం అధికార యంత్రాంగంపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది. స్థానికంగా కొన్ని వ్యాపార సంస్థలు ప్రైవేట్ చార్టెడ్ అకౌంటెంట్లతో కుమ్మక్కై అకౌంటింగ్ రికార్డులను తారుమారు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొనుగోళ్లకు సరైన ఇన్వాయిసులు లేకపోయినా, ఐటీ రిటర్న్స్‌లో భారీ ఖర్చులు చూపిస్తూ పన్ను భారం తగ్గించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. దీని వల్ల ప్రభుత్వానికి రావాల్సిన జీఎస్టీ, ఆదాయపు పన్ను రూపంలో భారీ నష్టం వాటిల్లుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో, కొన్ని వ్యాపారులు 'జీరో బిల్లింగ్' పేరుతో నగదు లావాదేవీలు నిర్వహిస్తూ అధికారిక లెక్కల్లో చూపకుండా డబ్బును దాచిపెడుతున్నారని సమాచారం. ఈ వ్యవహారంలో కొంతమంది మధ్యవర్తులు, అకౌంటింగ్ నిపుణులు కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయనేఅభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఐటీ రిటర్న్స్ లో కూడా వ్యాపారుల గోల్ మాల్**

ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం వ్యాపారస్తులు తమ వ్యాపారం లావాదేవీలు కొనసాగిస్తే ఖచ్చితంగా ఐటీ రిటర్న్స్ చేయాల్సి ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత బిల్లు ఇస్తే ప్రతిరోజు జరిగే లావాదేవునితో పాటు ఏడాది మొత్తంలో ఏ మేరకు అమ్మకాలు జరిగాయి.. ఎంతవరకు లాభాలు గడించారు అనే విషయాలన్నీ తెలిసిపోతాయి. అవి తెలియకుండా ఉండేందుకు కోట్ల రూపాయల టర్నోవర్ వస్తున్న కానీ ఐటీ రిటర్న్స్ నుంచి తప్పించుకునేందుకు వ్యాపారులు గోల్మాల్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంప్యూటర్ బిల్లు ఇవ్వకుండా కేవలం తెల్ల కాగితాలపై లెక్కలు రాసి బిల్లులు ఇస్తున్నట్లు కొనుగోలుదారులు కూడా వాపోతున్నారు ఇదేమిటి అని అడిగితే మీకు తక్కువ ధరకే వస్తువులు విక్రయిస్తున్నాము... ఒకవేళ కంప్యూటర్ బిల్లు కావాలంటే ఎక్కువగా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది అని కొనుగోలుదారులకు బుకాయిస్తూ తమ పబ్బం కడుక్కుంటున్నారు. సింగరేణి కార్మిక ప్రాంతాలైన కొత్తగూడెం ఇల్లందుతోపాటు పారిశ్రామిక పట్టణాలైనా పాల్వంచ మణుగూరు భద్రాచలంలో ఈ జీరో దందా జోరుగా సాగుతోందని వ్యాపారులందరూ ఐటీ రిటర్న్స్ కట్టకుండా ప్రతి ఏడాది తప్పించుకుంటున్నారని వాదన వినిపిస్తున్నాయి.

**ఇల్లందు పట్టణంలో జోరుగా దందా...**

ఇల్లందు పట్టణంలో కొంతమంది వ్యాపారులు 'జీరో దందా' పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయల టర్నోవర్ చూపాల్సిన చోట కొనుగోళ్లకు సరైన బిల్లులు లేకుండా తెల్ల కాగితాలపై నకిలీ లావాదేవీలు నమోదు చేస్తున్నట్టు సమాచారం. జీఎస్టీ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ పన్ను ఎగవేతకు పాల్పడుతున్న ఈ వ్యవహారం అధికార యంత్రాంగంపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**అధికారుల దృష్టి పెడితే అందరి గుట్టు రట్టు...**

ప్రజల నుంచి పన్నులు వసూలు చేసే వ్యవస్థలోనే ఇలాంటి లోపాలు ఉండటం ఆందోళనకరం. సంబంధిత శాఖలు సమగ్రంగా తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద లావాదేవీలపై లోతైన విచారణ జరిపితే భారీ కుంభకోణాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని సమాచారం. ముఖ్యంగా జీఎస్టీ, ఆదాయపు పన్ను శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహించి, నకిలీ బిల్లింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నగదు లావాదేవీలతో "జీరో బిల్లింగ్ గేమ్, "జీరో బిల్లింగ్" పేరిట భారీ స్థాయిలో నగదు లావాదేవీలు నిర్వహిస్తూ వాటిని అధికారిక లెక్కల్లో చూపకుండా దాచిపెడుతున్నట్టు సమాచారం. బ్యాంక్ లావాదేవీలకు దూరంగా ఉండే ఈ వ్యవస్థ ద్వారా కోట్ల రూపాయలు చలామణి అవుతున్నాయనే అంచనాలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కొంతమంది వ్యాపారులు, అకౌంటింగ్ నిపుణులు, మధ్యవర్తులు ఒక గొలుసుగా పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, జీరో దందా పేరిట జరుగుతున్న ఈ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నర్సాపురంలో విషాదం

## మొదటి పేజీ తరువాయి..

రాలేదని ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఆమె ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించే లోపే జాహ్నవి ప్రాణాలు కోల్పోయింది. కళ్లముందే కుమార్తె విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తండ్రి రవి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జావీద్‌కు కన్నీటి వీడ్కోలు..

## మొదటి పేజీ తరువాయి..

పక్కనే ఉన్న కబరస్థాన్ లో ముస్లిం సంప్రదాయం ప్రకారం గా జావిద్ అంత్యక్రియలు చేశారు.

**జావీద్‌కు నివాళులు అర్పించిన నేతలు...**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జావీద్ మృతదేహాన్ని నివాళులు అర్పించారు. జావీద్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జావెద్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకొని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు భావోద్వేగానికి లోనయ్యారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ్యులు, ఇతర జిల్లాల నుంచి నేతలు, కార్యకర్తలు ఉన్నారు

# భూముల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



జిల్లాలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి అసైన్డ్ భూముల అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అసైన్డ్ భూములపై అక్రమ ఆక్రమణలను కఠినంగా అరికట్టాలని, ఎక్కడైనా అక్రమాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. భూముల రికార్డులను సక్రమంగా నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. సర్వే నెంబర్ వారీగా ప్రభుత్వ, అటవీ, అసైన్డ్ భూముల పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదికలను తక్షణమే అందజేయాలని సూచించారు. భూముల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, ఆక్రమణల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఆక్రమణకు గురైన భూములపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరే ఇతర ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన అన్ని అంశాలలో నిర్లక్ష్యం లేకుండా, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై డిఎంగా సునీల్ రెడ్డి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్‌గా తుంబూరు సునీల్ రెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లా మేనేజర్ గా పనిచేసిన శ్రీలతను హైదరాబాద్ రేరాకు బదిలీ చేయగా ఆమె స్థానంలో జిల్లా యువజన క్రీడల అధికారిగా పనిచేస్తున్న తుంబూరు సునీల్ రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన నియామకం పట్ల జిల్లాలోని పలువురు అధికారులు, తదితరులు వర్షం వ్యక్తం చేశారు.



# పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై కోడవలితో హత్యయత్నం....

### గాయాలతో పోలీస్ స్టేషన్ కి వెళ్లిన ఎస్సై పట్టించుకోవడం లేదంటూ

### బాధితుడు ఆరోపణలుప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలం లో పాత కక్షల నేపథ్యంలో కత్తి, మరియు కోడవలితో ఓ వ్యక్తి పై అత్యాయత్నం బుధవారం జరిగిన ఘటనతో మండల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు వివరాల్లోనికి వెళితే చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన దండుగల ముతేశ్వరరావు అనే వ్యక్తి పై తన సోదరుడు కుమారుడు మరియు వదిన బుధవారం పాత కక్షల నేపథ్యంలో బుధవారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో ముతేశ్వరరావు తన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో మూకమూడిగా కొడవలి మరియు కత్తితో దాడి చేయడంతో ముతేశ్వరరావు చెవు భాగంతో పాటు తలకు మరియు చేతికి చాతిలో పాలుచోట్ల గాయాలు కావడంతో పెద్దగా కేకలు వేయగా చుట్టుప్రక్కల వారు రావడంతో దాడి చేసిన వ్యక్తులు పారిపోయినారు. రక్తపు మడుగులో ఉన్న ముతేశ్వరరావుని కుటుంబ సభ్యులు నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి జరిగిన ఘటనను పోలీసులకు వివరించారు అతని వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందించారు గాయాలకు వైద్యులు కుట్లు వేసి వైద్య సేవలు అందించి ముతేశ్వరరావు ప్రాణాలను కాపాడారు.గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ముతేశ్వరరావు ఫిర్యాదు చేసి ప్రభాత వార్తతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి భూ వివాద నేపథ్యంలో ఇరు కుటుంబాలకు గొడవలు ఘర్షణలు జరిగాయి కేసులు కూడా కోర్టులో నడుస్తున్నాయి అన్నారు. బుధవారం స్థానిక కోర్ట్ కానిస్టేబుల్ పిలుపుమేరకు కోర్ట్ కు హాజరైన క్రమంలో సంబంధిత కేసులో ఒక కేసు కొట్టి వేయడంతో ఇంటికి చేరుకొని వ్యవసాయం పనుల నిమిత్తం చేనుకు వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో సాయంత్రం సుమారు ఆరున్నర గంటల సమయంలో నా సోదరుడు కొడుకు అయిన దండగుల వంశి వాళ్ళ అమ్మ మంగమ్మ ఇరువురు వేనక నుంచి వచ్చి కత్తి మరియు కొడవలతో దాడి చేసి గాయపరుస్తున్న క్రమంలో గట్టిగా అరవడంతో చుట్టు ప్రక్కల వారు రావడంతో ప్రాణాలతో బయటపడ్డానని తెలిపారు తన ఎడమ చెవ్వు మరియు ఎడమ చేతికి రెండు చోట్ల గాయాలు కాగా తల వెనుక భాగంలో చాతిలో కత్తితో పొడిచారు అంటూ తెలిపాడు వీరితో నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉన్నది అని పలుమార్లు పోలీసులకు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ ముతేశ్వరరావు తెలిపారు నాకు నా కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని అధికారులను కోరుచున్నాను అన్నారు. ఇది ఇలా ఉండగా కుల వేలి తో.... కుల అండ కోల్పోయాం.... ప్రభుత్వమే ఆదుకోవాలి....బాధితుడు ముతేశ్వరరావు కుటుంబ సభ్యులు భూ వివాద ఘర్షణలో భాగంగా గ్రామ పెద్దల మాటలు వినలేదు అనే నేపంతో......గత ఏడేళ్లుగా తమ కుటుంబాన్ని మా కుల పెద్దలు వెలి వేసి.... తీర్పు ఇవ్వడంతో మా ఇంటికి ఎవరూ రావడం లేదు మా కుటుంబాన్ని ఎవరింటికి రానివ్వడం లేదు ఇలా గత ఏడేళ్లగా ఒంటరి జీవితాన్ని గడుపుతున్నాము ఆఖరికి ప్రభుత్వం చేపడుతున్న వంద రోజులు పనిలోకి మేము వెళ్తే రానివ్వకుండా అధికారుల సాక్షి గా వెళ్లగొట్టారు అంటూ ముతేశ్వరరావు భార్య కుటుంబలు సభ్యులు కన్నీటి పరేంతమైనారు ప్రభుత్వం స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని తమపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షి ంచాలని వేడుకున్నారు.కుల ..వేలీ పైకుల పెద్ద పుల్లారావు వివరణ కోరగా ముతేశ్వరరావు కుటుంబాన్ని కుల వెలి వేసిన మాట వాస్తవమే అన్నారు కాకపోతే నాకంటే ముందు ఉన్న కుల పెద్దల హయాంలో జరిగింది అన్నారు. నేను పలుమార్లు ముతేశ్వరరావు కుటుంబాన్ని కులంలో కలుపుకోవాలని ముతేశ్వరరావుతో సంప్రదించిన వారు సహకరించలేదని తెలిపాడు.ఆత్యాయత్నం పై ఎస్సై శివరామకృష్ణ ను వివరణ కోరగా.... బుధవారం చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెం గ్రామానికి చెందిన దండుగల ముతేశ్వరరావు పై దాడి జరిగిన మాట వాస్తవమే అన్నారు ముతేశ్వరరావు అన్నదమ్ముల మధ్య భూ వివాద గొడవల గత కొన్ని ఏళ్లు గా జరుగుతున్న నేపథ్యంలో అన్న కుమారుడు దండుగల వంశీతోపాటు తల్లి మంగమ్మ బుధవారం ముతేశ్వరరావు ఇంటికి వెళుతున్న క్రమంలో వెనక నుండి వెళ్లి వంశి మంగమ్మ కత్తి మరియు కొడవలితో దాడి చేసి గాయపరిచారని తెలిపారు ముతేశ్వర రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై శివరామకృష్ణ తెలిపారు పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు అ వాస్తము అని అన్నారు స్టేషన్ కి వచ్చిన వెంటనే మా సిబ్బంది స్పందించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని చికిత్స అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారని ఎస్సై వివరణ ఇచ్చారు.





# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని చింతకుప్ప గ్రామానికి చెందిన ఉయిక సంపత్ కుమార్ (19) అనే యువకుడు బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు సంపత్ కుమార్ తన స్నేహితుడు కట్టం విష్ణు ఇద్దరు ద్విచక్ర వాహనంపై కూరగాయలు కొనుగోలు చేయుటకు బుధవారం లక్ష్మీనగరం గ్రామం వచ్చారు తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో కట్టం విష్ణు ద్విచక్ర వాహనం నడుపుతుండగా సంపత్ కుమార్ వెనుక కూర్చున్నాడు ఈ క్రమంలో మహదేవపురం గ్రామం వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రంధన్ అనే వ్యక్తిని వీరిద్దరూ వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది దీంతో అతనికి గాయాలయ్యాయి గాయాలను చూసి భయభ్రాంతులకు గురై అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని కట్టం విష్ణు నడుపుతూ చిన్న ఆర్లగూడెం గ్రామ సమీపంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న పెనుబల్లి తిరుపతిరావు సోందే వీరయ్య లను ఢీకొట్టారు దీంతో రెండు వాహనాలు అదుపుతప్పి పడిపోగా అతి వేగంగా ద్విచక్ర వాహనం నడుపుతున్న కట్టం విష్ణు వెనుక కూర్చున్న సంపత్ కుమార్ లు కిందపడిపోగా సంపత్ కుమార్ ఛాతికి రక్త గాయాలయ్యాయి స్థానికులు 108 కు సమాచారం అందించగా 108 వాహనం ద్వారా క్షతగాత్రులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు సంపత్ కుమార్ మృతి చెందినట్లు నిర్ధారించారు మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# కొండ కోడిమ సర్పంచ్ పై దాడివైరా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

వైరా రూరల్ ఏప్రిల్ 16 (ప్రభాత వార్త)

వైరా మండల పరిధిలోని కొండకుడిమ సర్పంచ్ జ్రరిపోతుల వినోద్ పై అదే గ్రామానికి చెందిన నలుగురు దాడి చేయడంతో సర్పంచ్ ఫిర్యాదుతో బుధవారం సాయంత్రం వైరా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.కొండకోటిమ గ్రామానికి చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో గ్రామ సర్పంచ్ జ్రరిపోతుల వినోద్ పై పాత కాలనీ నుండి కొత్త కాలనీ వెళుతుండగా మద్యం మత్తులో మా ఫోన్ ఎందుకు ఎత్తటం లేదంటూ దారెల్లి అశోక్ దారెల్లివేణు కోట రాము,కోట ఉదయ్ అనే వ్యక్తులు చేతులతో బలంగా కొట్టడంతో వీపు పైన కడుపులో గాయాలైనట్లు తెలిపారు ఈ మేరకు వైరా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయితీకి పెండింగ్ బకాయి చెల్లించిన ఎండోమెంట్ శాఖ

కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి సంత నిర్వహణ పై గ్రామపంచాయతీకి పెండింగ్ లో ఉన్న లక్ష రూపాయలను ఎండోమెంట్ సిబ్బంది మోహన్ గురువారం కారేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ కు అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా దేవాదాయ శాఖ సంత నిర్వహణకు సంబంధించి గ్రామపంచాయతీకి చెల్లించాల్సి న బకాయి చెల్లించకపోవడంతో సంత నిలుపుదల చేస్తామని గ్రామపంచాయతీకి దేవదాయ శాఖకు తెలియజేసిన విషయం విధితమేఅయితే ఇటీవల గ్రామపంచాయతీ పాలకవర్గం దేవాదాయ శాఖ మీడియా మిత్రుల సమక్షంలో తీసుకున్న నిర్ణయం మేరకు లక్ష రూపాయల చెక్కును దేవదాయ శాఖ అందజేశారు.






# గుడుంబాపై ఎక్సైజ్ శాఖ దాడులు నలుగురు పట్టుబడి కేసులు నమోదు

### 16 లీటర్ల నాటుసారా స్వాధీనం

### రెడ్డిపాలెంలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఎన్‌పీ రెడ్డిపాలెం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించి నాటుసారా విక్రయాలు చేస్తున్న





నలుగురిని పట్టుకుని కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి సుమారు 16 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఆబ్కారీ శాఖ అధికారి జానయ్య ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరంచంద్, భద్రాచలం ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ రహిమున్నిసా బేగం ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.దాడుల అనంతరం గ్రామంలో నాటుసారా, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సీతారామరాజు, గౌతమ్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటో, ట్రాక్టరును ఢీ కొన్న లారీ

### ఇరువురు అక్కడికక్కడే మృతి

### ముగ్గురి పరిస్థితి విషమం

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటో, ట్రాక్టర్‌ను ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల ఇలా ఉన్నాయి. పట్టణంలోని కెమిలాయిడ్స్ సంస్థలో పనిచేస్తున్న చిట్లూరి కృష్ణయ్య, కొవ్వాసి నాగరాజులు మరో ముగ్గురు కలిసి ట్రాక్టర్ పై పట్టణంలోని ఫ్యాక్టరీ వ్యర్థ పదార్థాలు పోసే చోటుకు వెళుతుండగా స్థానిక రైతువేదిక సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలో ఇద్దరు అక్కడి కక్కడే మరణించారు. ట్రాక్టర్లో ప్రయాణం చేస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అవటంతో వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలి ంచారు. సమాచారం అందుకున్న సిఐ నాగరాజు, ఎసఐ సంఘటనా స్థలా నికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.







# ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు

**- ఎంపిడిఓ జమలారెడ్డి**

**- అరైవ్ అలైవ్ లో భాగంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పని సరి**

**- డీఎస్పీ సతీష్ కుమార్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రజా పాలన లక్ష్యం అని ఎంపిడిఓ జమలారెడ్డి అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఆయన అధ్యక్షత న మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా తెలంగాణ గీతం తో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికలను మండలం లోని వివిధ శాఖల అధికారులు సభలో చదివి వినిపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా, రైతు భీమా, ధాన్యం కు బోనస్, రైతు ఋణమాఫీ, అందించారని తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 11000 కు పైగా లబ్ధి పొందుతున్నారని వివరించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు 675 ఇల్లు మంజూరు అయ్యాయి అని వాటిలో కొన్ని పూర్తి అయినవి, మిగిలినవి పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అధికారులు వివరించారు. అనంతరం ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ నిధులు, పథకాలు ప్రజలకు ఎలా చేరుతున్నాయో పారదర్శకంగా తెలియజేయడం ప్రధాన లక్ష్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై "అరైవ్, అలైవ్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం అరైవ్, అదే విధంగా క్షేమంగా ఇంటికి చేరుకోవడం అలైవ్ అని పేర్కొంటూ రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ లు మందా నాగరాజు, బాదం వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్ లు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో మండలం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేయాలని అధికారులను కోరారు. రాష్ట్ర




ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నిరంతరం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.

**- హెల్మెట్ తప్పనిసరి, సీటు బెల్టు తప్పని సరి**

**- పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్**



ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ఉపయోగించాలని సూచించారు. వాహనపత్రాలు సక్రమంగా ఉండాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేలా పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె ఆర్ కే ప్రసాద్, హౌసింగ్ డీఈ స్వరామ్, వ్యవసాయ అధికారి ఆర్. శంకర్, ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగబిక్షం. పంచాయితీ రాజేఈ చక్రధర్ చారి, మిషన్ భగీరథ ఏఈ కిషోర్, ఇరిగేషన్ఈ గణేష్ నాయక్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, ఎంఈఓ సింహారాజు, ఏపీవో విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, మోరంపల్లిబంజర్ పిహెచ్సీ వైద్యులు డాక్టర్ నాగేష్, సూపర్వైజర్లు సక్కుబాయి, స్వరాజ్యం, గ్రామ పంచాయితీ సర్పంచులు బొర్రా సుభద్ర, శర్పనాగమణి, మంగమ్మ, బొల్లి నిరోష, పూనెం సురేందర్, తాటి వాణి, తాటి లక్ష్మి, బానోతు సరోజ, పోతునూరి సూరమ్మ, గుండి బాబురావు, ఉప సర్పంచులు బి మోహన్ రావు, తోటమ్మ వెంకటరమణ,




# సిబిఎస్ ఈ10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత

– హ్యాట్రిక్ ఫలితాలు సాధించిన దుమ్ముగూడెం ఏకలవ్య పాఠశాల



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో గల ఏకలవ్య స్కూల్ కి చెందిన 60 మంది 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా 60 మంది ఉత్తీర్ణత పొంది వంద శాతం ఉత్తీర్ణత సాధించారు వరుసగా మూడోసారి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ విజేందర్ సింగ్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు ఏకలవ్య స్కూల్స్ లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు క్రమశిక్షణకు పెద్దపీట వేస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడానికి పాఠశాల సిబ్బంది ఎంతో కృషి చేస్తుందని తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల పట్టుదలతోనే ఈ విజయం సాధ్యమైందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు ఏకలవ్య పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజాపాలన ప్రగతిప్రణాళికపై సమీక్ష

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని అధికారులు నిర్వహించారు దుమ్ముగూడెం మండల ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత తెలంగాణ గీతాన్ని ఆలపించి ప్రారంభించారు. ముఖ్యమంత్రి స్వాగత ప్రసంగమును చదివారు వివిధ శాఖల ద్వారా మంజూరి అయిన పథకములు వివరములు శాఖల వారీగా శాఖాధికారులు వివరించారు లబ్ధిదారుల మొత్తం సంఖ్య ప్రకటించడం జరిగినది ప్రజా ప్రతినిధుల సందేశం సమస్యలు తెలుసుకొని పరిష్కారాల కొరకు చర్చించడం జరిగినది వివిధ పథకముల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులతో మాట్లాడించడం జరిగినది రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు మహాలక్ష్మి (..500 గ్యాస్ సిలిండర్), గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) పింఛన్లు కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ ఇంద్ర



మహిలా శక్తి వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డులు5.2 రాబోయే పథకాలు బ్రేక్‌ఫాస్ట్ పథకం కుటుంబ జీవితం బీమా మధ్యాహ్న భోజనం విస్తరణ వికలాంగులకు వాహనాలు సహజ వ్యవసాయం తదితర అంశాలపై వివరంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రములో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్య వీరారెడ్డి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు సర్పంచ్ లు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దబ్బనూతుల క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ఏజెన్సీ లోని యువత క్రీడలలో రాణించినప్పుడే గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు ఖమ్మం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో దుమ్ముగూడెం మండలంలోని దెబ్బనూతల గ్రామం లో జరగనున్న డిబిఎన్ఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 మినీ ఐపీఎల్ క్రికెట్ పోటీల బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలను సజావుగా నిర్వహించాలని క్రికెట్ పోటీలకు తన సహాయ సహకారాలు అందిస్తానని నిర్వాహకులకు తెలిపారు ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన మొదటి టీమ్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 30116/ మరియు షిల్డ్ అలాగే రెండవ బహుమతి పొందిన టీమ్ కు 20116/మరియు షిల్డ్ ను భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ స్పాన్సర్స్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ పి ఎస్ ఆర్ సోషల్ మీడియా వారియర్స్ తోట రమేష్ గాడి విజయ్ రూంజా రాజు తదితరుల పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలోని పలు సమస్యలు పరిష్కరించండి

**- మంత్రి పొంగులేటికి వినతి పత్రం సమర్పించిన**

**పర్ణశాల మాజీ సర్పంచ్ వరలక్ష్మి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో పర్ణశాల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని బుధవారం కలిసి ఒక వినతిపత్రం సమర్పించారుభద్రాచలం పర్యటనలో భాగంగా మంత్రి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం పనులను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా పర్ణశాల మాజీ సర్పంచ్ భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తెల్లం వరలక్ష్మి మంత్రి ని కలిసి ప్రజల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారుఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలానికి సంబంధించిన పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యంగా పర్ణశాల గ్రామపంచాయతీకి గృహాల మంజూరు పర్ణశాల దేవస్థానం వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా లోపాలు పిహెచ్సీలో డాక్టర్ల కొరత కరకట్ట మరమ్మత్తులు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధుల



మంజూరు కాల్వల మరమ్మత్తులు మండల రహదారుల అభివృద్ధి వంటి అంశాలను ఆ వినతి పత్రంలో ప్రస్తావించారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వరలక్ష్మి పేర్కొన్నారుఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరలక్ష్మిని ఆప్యాయంగా పలకరిస్తూ "చెల్లెమ్మ" అని సంభోదించినట్లు ఆమె తెలిపారు ప్రజల సమస్యల పరిష్కారంలో తాను అండగా ఉంటానని, వినతిపత్రంలో ప్రస్తావించిన అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనుకడుగు వేయకుండా పనిచేస్తానని, మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా వరలక్ష్మి తెలిపారు.

# సమర్ధవంతమైన విధుల నిర్వహణతోనే సమగ్రాభివృద్ధి

- ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి
- సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుకేంద్రం తనిఖీ
- కరివారిగూడెంలో తక్షణమే తాగునీటి సమస్యను తీర్చాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్





**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గీతాన్ని ఆలపించిన అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత, అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, గాంధీనగర్ సర్పంచ్ మంగులాల్, గుండెపుడి ఉప సర్పంచ్ నరేష్ లు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతం అవుతుందని అన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులను సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్‌అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మోడల్ గ్రామపంచాయతీలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వినూత్న ఆలోచనలతో ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, గ్రామానికి సురక్షి తమైన మంచినీటి సరఫరా కల్పించే దిశగా మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సొసైటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాయిశ్చర్ మిషన్, తూకం యంత్రాలు, గ్రేడింగ్ యంత్రాలు తదితర సదుపాయాలను పరిశీలించారు. గత ఏడాది కొనుగోలు వివరాలు, ప్రస్తుత సీజన్ అంచనాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల నిల్వలపై సమాచారం సేకరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణమే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, పారదర్శకత పాటించాలని ఆదేశించారు.అనంతరం కరివారిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. తాగునీటి సరఫరాలో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా బోర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. వేసవి కాలం మొత్తం తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఎంపీఓ తులసీరామ్, వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, వైద్యాధికారి వెంకటేశ్వర్లు, పశు వైద్యాధికారి సాయిరాం సందీప్, ఎంఈఓ జుంకీలాల్, ఏపీవో రామారావు, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాస్మిన్, ఇరిగేషన్ ఏఈ మీనా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలు పలువురు పాల్గొన్నారు.

## దామరచర్లలో నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

– 20 రోజులుగా గ్రామంలో నీళ్ల రావడం లేదని మహిళలు ఆందోళన

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



చంద్రుగొండ మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో 20 రోజులుగా మంచినీళ్లు రావడం లేదని గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో గ్రామంలోని రోడ్డెక్కి నిరసన తెలిపారు. గురువారం గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ... గ్రామపంచాయతీకి సంబంధించిన బోరు 20 రోజుల క్రితం మరమత్తులకు గురైందని అధికారులు మరమ్మత్తులు చేయకుండా వదిలేయడంతో ఎండాకాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. కనీసం తాగేందుకు కూడా బుక్కెడు నీళ్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని మాకు వెంటనే బోరు మరమ్మత్తులు చేయించి నీటిని అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులంతా కలిసి ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. మహిళలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బీరకాయల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ కార్యదర్శి స్థానిక మల్లేష్, మహిళలకు మద్దతు నిలిచారు. ఈ కార్యక్రమంలో వల్లెపు లక్ష్మి, స్థానిక లక్ష్మీనరసు, బన్నె లక్ష్మీ మనరసమ్మ, సొంగుండి సులోచన, బన్నె వెంకటరమణ, తదితర మహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల గురించి విస్తృతంగా ప్రచారం చేయండి

- నాగలక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి, జడ్పీ సీఈవో



**చంద్రుగొండ ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి విస్తృతంగా ప్రచారం చేసి పాఠశాలలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరైయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి అన్నారు. చంద్రుగొండలోని రైతు వేదికలో గురువారం ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మండలస్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా దామరచర్ల ఉప సర్పంచ్ రాఘవులు మాట్లాడుతూ.. దామరచర్ల ప్రాథమిక పాఠశాల జాతీయ రహదారి పక్కనే ఉండటంతో గతంలో రోడ్డు ప్రమాదం జరగటంతో పిల్లలను బడికి పంపించాలంటే ఇబ్బందికరంగా ఉందని, పాఠశాలను గ్రామంలోకి మార్చాలని సూచించారు. అయ్యన్నపాలెంలో ప్రాథమిక పాఠశాలలో గతంలో ఏడు తరగతులు నడిచేవని దాన్ని ఐదు తరగతిలకే పరిమితం చేశారని. ఈ పాఠశాల స్థాయి పెంచాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు చదివి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ.... మండల ఉన్న సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నీ పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలో జరిగిన పొరపాట్లను సరిచేసి ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎస్సై శివరామకృష్ణ, ఎంఈఓ సూరయ్య, మండల వైద్యాధికారి రాము, పశు వైద్యాధికారి సంతోష్, ఏవో వినయ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, సిడిపిఓ సలోమని, పిఆర్ ఏఈ శ్రీనివాసరావు, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాలోత్ బోజ్యానాయక్, వారాధి సత్యనారాయణ, నల్లమోతు రఘుపతిరావు, పెద్దిని వేణు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవబాధ్యతలు స్వీకరించిన వైద్యుడు మనోజ్

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ బాధ్యతలను వైద్యుడు మనోజ్ స్వీకరించారు. ఎర్రగుంట గ్రామంలోని పిహెచ్సి లో బాధ్యతలను గురువారం చేపట్టారు. వైద్య ఆరోగ్యశాఖలోని జూలూరుపాడు యూనిట్ పరిధిలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో వైద్య సేవలను వైద్యుడు మనోజ్ అందించి.వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలతో ఇక్కడికి వచ్చారు. ఆరోగ్య కేంద్రం వైద్యుని బాధ్యతలు స్వీకరణ సందర్భంగా వైద్యుడు మనోజ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆరోగ్య ఉప కేంద్రాల్లోని ఆరోగ్య సిబ్బంది. బాధ్యతాపరమైన పనితీరును పర్యవేక్షిస్తూ... మండల వ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, టీకా కార్యక్రమాల నిర్వహణ. సీజనల్లో ప్రభిలే అంటువ్యాధులు నియంత్రణకు నివారణ చర్యలు చేపట్టి. పిల్లలు పెద్దలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై దృష్టి సారించి. రోగులు పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందిస్తూ... ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాల్లో భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మనోజ్ కు ఆరోగ్య కేంద్రం సిబ్బంది సాదర స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వాణి, డిపిఎంఓ వెంకటేశ్వరావు, హెచ్ఈ జయలక్ష్మి మ, హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, పలువురు ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



## కార్మిక సమస్యలపై వినతి...

**రుద్రంపూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

ఏరియా లోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా ఏజీఎం సివిల్ రామకృష్ణ కు ఐ ఎన్ టి యు తరపున గురువారం మెమొరండం ఇవ్వడం జరిగింది. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సివిల్ ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ ఐ ఎన్ టి యు సి కార్యకర్తలు లెనిన్ బాబు శ్రీపాల్ రెడ్డి దశరథ్ ఐ శ్రీనివాస్ విజయరాజు అమర్ లాల్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# రాజకీయ జోక్యంతో ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతున్న "సింగరేణి"

- రూ.53 వేల కోట్ల బకాయిలు రాబట్టడంలో విఫలమైన గుర్తింపు సంఘాలు
- పరిష్కారానికి నోచుకోని పెండింగ్ సమస్యలు
- 12వ వేతన ఒప్పందంఅమలకై దశల వారి ఆందోళనలకు సిద్ధంకావాలి
- ఏబికేఎంఎస్ కార్యదర్శి జాతీయ మాధవ నాయక్ పిలుపు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్లనే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిందని బి ఎం ఎస్ అనుబంధ ఏ బి కే ఎం ఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ ఆరోపించారు. గురువారం స్థానిక బి ఎం ఎస్ భవన్ లో యూనియన్ ఉపాధ్యక్షులు బి. రాంసింగ్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘ్ కార్పొరేట్ ఏరియా, కొత్తగూడెం ఏరియాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు, నాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక రాజకీయ జోక్యంతో సంస్థను ఆర్థికంగా బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. డిసెంబర్ 2025 నాటికే సింగరేణికి రావలసిన సుమారు రూ.50,000 కోట్ల బకాయిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో నుండి వసూలు చేయడంలో గుర్తింపు సంఘాలు అయిన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ విఫలమయ్యాయని విమర్శించారు. దీనివల్ల సంస్థ ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా కొనసాగిన ఏఐటీయూసీ సకాలంలో స్ట్రక్చర్ మీటింగ్‌లు నిర్వహించి యాజమాన్యాన్ని పై ఒత్తిడి తేవడంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అంతేగాక కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘంగా కాలపరిమితి ముగిసిన తర్వాత ఆందోళనలు చేపట్టడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి సంఘాల నాయకులు ప్రకటించిన కార్మిక వర్గానికి సొంతింటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్, చీఫ్ ఫార్మసిస్ట్, చీఫ్ రేడియాలజీ, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ వంటి క్యాడర్ స్కీమ్‌ల అమలులో విఫలమయ్యారని విమర్శించారు. నర్సులకు ఆఫీసర్ గ్రేడ్ ఇప్పిస్తామని ప్రకటించి, ఆచరణలో ఎందుకు అమలు చేయకపోయారంటు ప్రశ్నించారు. మారుపేర్ల సమస్యతో



కార్మికులు రోడ్లపై ఆందోళనలు చేస్తున్నప్పటికీ, వాటి పరిష్కారంలో కూడా వైఫల్యం చెందినట్లు స్పష్టమైందన్నారని వ్యాఖ్యానించారు. అదే విధంగా కొత్త గనుల కేటాయింపులో రాజకీయ కారణాలతో సింగరేణికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో గనులు రాకుండా అడ్డుకున్న కార్మిక సంఘాలే ఇప్పుడు వేలం ద్వారా గనులు పొందాలని చెప్పడం అవగాహన రాహిత్యమని ఆరోపించారు. ఈ పరిస్థితులకు సంబంధిత సంఘాలు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) రాజకీయాలకు అతీతంగా సింగరేణి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని మరోసారి స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకుల వేలం ద్వారా కొత్త గనులు సాధించి సంస్థ మనుగడ కోసం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న బిఎంఎస్‌ను కార్మికులు ఆదరించి ప్రత్యామ్నాయ సంఘంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన సవరణ కాలపరిమితి ఈ ఏడాది జూన్ 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఈ ఏడాది జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే 12వ వేతన సవరణ కోసం జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా అన్ని బొగ్గు గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించాలని బిఎంఎస్ నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాక కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి వెంటనే జేబీసీసీఐ ఏర్పాటు చేయాలని కోరుతూ ఏబికేఎంఎస్ ద్వారా లేఖ పంపినట్లు తెలిపారు. 12వ వేతన ఒప్పందానికి సంబంధించిన ఆందోళనల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, యూనియన్ నాయకులు ఎం. శ్రీనివాస్, కాసర్ల మోహన్, ఉదయ్, భీమా, బాలకృష్ణ, అశోక్, ఠాగూర్, నరేష్, చంద్రశేఖర్, బి.రవి, వడ్డీ కాసులు, శైలేందర్, వీర కుమార్, రాజేష్, ఆత్రేయ, సుధాకర్, సంగం చందర్, ఇనుపనూరి నాగేశ్వరరావు, నిర్మల తదితరులు, కొత్తగూడెం కార్పొరేట్ బాధ్యతలు నిర్వహిస్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 40 ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షి ంచినట్లు తెలిపారు. ప్రతి కేసులో దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని, చార్జ్‌షీట్లు ఆలస్యం లేకుండా దాఖలు చేయాలని అధికారులకు సూచించారు. బాధితులకు చట్టపరమైన రక్షణతో పాటు ప్రభుత్వ పరంగా అందించే పరిహారం, పునరావాస సదుపాయాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసుల విషయంలో ఎటువంటి నిరక్ష ్యం సహించబోదని స్పష్టం చేసిన కలెక్టర్, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి కేసుల పరిష్కారంలో వేగం తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే బాధితుల



గోప్యత, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ హక్కులపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ... ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి కేసును సున్నితంగా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షి స్తూ సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని శ్రీలత, జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కమిటీ మెంబర్లు సామ్యా నాయక్ లకావత్ వెంకటేశ్వర్లు, లక్షీ ్మ రాంబాయి, కోలూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన జిల్లా జడ్జి ప్రేమలత

- జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ ఈసీ సభ్యులు

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన జిల్లా స్పెషల్ న్యాయమూర్తి జి.ప్రేమలతను కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ముధల్కర్ సభ్యులతో పాటు ఈసీ మెంబర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్జి ఛాంబర్ లో జడ్జి జి.ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సంధర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ముదల్కర్ మాట్లాడుతూ... జిల్లా న్యాయమూర్తికి, న్యాయవాదులకు న్యాయవాదులందరం అన్ని విధాల సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. న్యాయవస్థ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థకు,ప్రజలకు మధ్య మంచి వాతావరణం నెలకొనేలా అందరము కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు1 షేక్ సాజహాన్ పర్వీన్, ఉపాధ్యక్షులు 2 కాటూరి సంజీవ్



రావు,ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్ జాయింట్ సెక్రటరీ గాడదాసు నాగరాజు,క్రీడల కార్యదర్శులు బానోత్ దేవదాసు, నకరాకంటి ఉమ, మహిళా ప్రతినిధి మల్లెల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమగ్ర సమీక్ష

**కొత్తగూడెం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా సమగ్రంగా పరిశీలించారు. స్లాబ్ స్థాయికి చేరిన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, మార్కింగ్ చేసినవి, ఇంకా మార్కింగ్ చేయని ఇళ్ల వివరాలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచిస్తూ, లబ్ధిదారులతో నిరంతర సమన్వయం కొనసాగించాలని తెలిపారు. నిర్మాణ సామగ్రి సరఫరా, ముఖ్యంగా ఇసుక రవాణా సక్రమంగా జరుగుతున్నదా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఇసుక కొరత లేదా రవాణా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ దశలు, పూర్తి స్థాయి వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. ప్రతి ఇల్లు ఏ దశలో ఉందో నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. దీనితో పాటు పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వార్డుల వారీగా పారిశుద్ధ పనులు, చెత్త సేకరణ, డంపింగ్ వివరాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ కార్మికుల పనితీరును పర్యవేక్షిస్తూ పట్టణాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సమయానికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడమే లక్ష ్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# గ్రామాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపించాలి: ఆర్డీవో మధు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త :**

ప్రజా ప్రతినిధుల ప్రగతి నివేదిక ఐదు సంవత్సరాల తర్వాత గ్రామాల్లో స్పష్టంగా కనిపించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి మధు అన్నారు. ప్రజా పాలన ప్రగతి నివేదికపై నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్‌లు, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహాలక్షి ్మ పథకం, గృహ జ్యోతి, సన్నబియ్యం పంపిణీ, సన్న రకం వడ్లకు బోనస్ వంటి పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో బొగ్గ నారాయణ, తహసీల్దార్ తార ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, ఎస్సై సురేష్, ఎంఈఓ శ్రీరామ్ మూర్తి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏఓ శంభో శంకర్, ఏపీవో రంగా, గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు పథకాల ప్రచారం వేగవంతం చేయాలి

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి: పమ్మి సర్పంచ్ మాధవరావు
- గ్రామాలలో గుడిసెల్లో నివసించే వారి ఇంటికి ఇంటి నెంబర్ కావాలంటే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కావాలని అడుగుతున్నారు గుడిసెల్లో ఉండేవారు వేలు ఖర్చుపెట్టి ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకోగలుగుతారా?: బాణాపురం ఉప సర్పంచ్ వత్సవాయి లక్ష్మీ     ్మనారాయణ.
- నిరుపేదలకు ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి నెంబర్ తో పాటు కరెంటు మీటర్లు కూడా ఇచ్చే విధంగా అధికారులు ఆదేశించాలని ఉపసర్పంచ్ లక్ష్మీ     ్మనారాయణ పేదలను ఉద్దేశించి ప్రసంగించారు.



**ముదిగొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** మండల స్థాయిలో ప్రజల సమస్యలను సమగ్రంగా గుర్తించి పరిష్కార మార్గాలను సూచించడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న మరియు రాబోయే పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులు పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముదిగొండ మండల



కేంద్రంలో ఎంపీడీవో భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఈ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి జి. విజయలక్ష్మి     ్మ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటివరకు అందిస్తున్న పథకాలతో పాటు రాబోయే పథకాలపై కూడా ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం, రాష్ట్ర ప్రజలందరికీ బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. కార్యక్రమంలో ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎన్. విజయలక్ష్మి     ్మ, తహసీల్దార్ రవికుమార్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఏవో సరిత, వైద్యాధికారులు నాగేంద్ర ప్రసాద్, ధర్మేందర్, పశు వైద్యాధికారి అశోక్, అదనపు సిడిపిఓ శారదశాంతి, ఎంఈఓ రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయరాజు, పీఆర్ ఏఈ అప్పారావు, ఏపిఎం సత్యనారాయణ, ఏపీ ఓ రంగనాయకమ్మ, ఫారెస్ట్ ఆఫీసర్ డేనియల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్ నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# 22 నుంచి సమ్మెకు సిద్ధం: ఆర్టీసీ జేఏసీ

**మధిర ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సమ్మెకు సిద్ధం కావాలని ఆర్టీసీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మధిర డిపో గేటు మీటింగ్ లో జేఏసీ నాయకులు పాల్గొని ప్రభుత్వ, యాజమాన్యాల నిరక్ష     ్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేపదే విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికులను సమ్మె మార్గంలోకి నెట్టిందని అన్నారు. కాబట్టి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, అన్ని సంఘాలను ఐక్యం చేసి జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుంచి సమ్మెను తీవ్ర స్థాయిలో చేపడతామని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే మా బలం, మా పోరాటమే మా హక్కుల సాధనకు మార్గమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు పాటి అప్పారావు, అరుణ కుమారి, రామచంద్ర రావు, తిమ్మినేని రామారావు, మధిర డిపో జేఏసీ నాయకులు నాగుల్ మీరా, వెంకటేశ్వర్లు, గోపాల రావు, రహీమ్, భాస్కరరావు, శ్రీను, జమలయ్య, కొండలరావు, శ్రీనివాసరావు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# చాట్ల కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

**మధిర ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందితెలంగాణ హైకోర్టులో ఏజిపిగా పనిచేస్తున్న చాట్ల నాగమణి కుమార్ కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గురువారం పరామర్శించారు. ఏ జి పి తల్లి చాట్లసులోచన అనారోగ్య కారణంతో కొద్దిరోజుల క్రితం మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న మందకృష్ణ మాదిగ ఆ కుటుంబాన్ని వారి స్వగ్రామమైన ఇల్లూరు గ్రామానికి చేరుకున్న ఆయన ఆలోచన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగమణి కుమార్ తో పాటు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ సగ్గుర్తి శ్యామ్ మంద పిచ్చయ్య ఎం ఎస్ పి జిల్లా నాయకులు కనకపుడి



శీను మాదిపార్శపు ఏనోక మాదిగ పల్లె పోగు స్వామి మాదిరాయబారపు దాసు మాదిగ చింతిరాల సురేష్ మాదిగ గట్టి గుండె కిషోర్ మాదిగ కోట కోటి మాదిగ గద్దల సునీల్ మాదిగ మాదిగ ఉద్యోగస్తులు కోట జయరాజ్ సామాజిక వర్గ ఉద్యోగస్తులు మేధావులు, కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో ప్రగతి నివేదికలు

## - అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన

**మధిర ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామ సభలో అధికారులు నివేదికలను వెల్లడించారు. మండల పరిధిలోని దెందుకూరు శివారు శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.. 99 రోజుల కార్యాచరణలో బాగంగాప్రభుత్వ అన్ని శాఖల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రోగ్రెస్ రిపోర్టును అధికారులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తాసిల్దార్ రాళ్లపల్లి రాంబాబు రాళ్ల బండి రాంబాబు సిఐ డి మధు ఎస్సైలు నవిత లక్ష్మీ     ్మ భార్గవి తదితరులు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రమాణాలను వివరిస్తూ మోటార్ వాహన చట్టాన్ని పటిష్టంగా అమలు చేసే దిశగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి పాటించేలా విస్తృత ప్రచారాన్ని నిర్వహించవలసిన బాధ్యత ను గుర్తిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు అమలవుతున్న పథకాలు వాటికి సంబంధించి అర్హులకు అందేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ విభాగం తనపరిధిలో



చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ ఆ కార్యక్రమాల ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు సిద్ధం చేయడంతో పాటు పథకాలను పరిగతను పూర్తి చేసేందుకు జరుగుతున్న కృషిని వివరించడం జరిగిందన్నారు. మధిర నియోజకవర్గంలో తాగు సాగు నీటి వనరుల సద్వినియోగంతో పాటు రహదారుల విస్తరణ ప్రాథమిక ఉన్నత విద్య రంగానికి సంబంధించి కార్పొరేట్ స్థాయికి దీటుగా తెలంగాణ ఇంటిగ్రేటెడ్ నూతన విద్యాసంస్థలను నిర్మించడం చేపడుతున్నదని అన్నారు.



# భవిష్య నిధి పొదుపు పైసలను పదిలం చేసుకోవాలి

## - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

బొగ్గు గని కార్మికులు భవిష్య నిధి పొదుపు పైసలను పదిలం చేసుకోవాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సీఎం పీఎఫ్ 2025 మార్చి నెలాఖరు వరకు జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లను అధికారులు కార్మిక సంఘాల నాయకులతో కలిసి అందజేసి మాట్లాడారు. జీవితాంతం కష్టపడి పనిచేస్తామని జీవిత చర్మాంకంలో ఇబ్బందులు పడకూడదనే మంచి ఆలోచనతో పెద్దలు ప్రావిడెంట్ ఫండ్ బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి స్కీం ఏర్పాటు చేశారని స్కీములో పైసలు పొదుపు చేసుకోవాలే కానీ దుర్వినియోగంచేయకూడదన్నారు. కొత్తగూడెం రీజినల్ పీఎఫ్ కమిషనర్లు కే వంశీధర్, ఎం కనకమ్మ, ఏరియా ఎస్ఓటు జీఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, డిజిఎం(సివిల్)జి. శివ ప్రసాద్ , డిజిఎం (ఓసీ స్టోర్స్) రామకృష్ణ, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , డివైఎస్ఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్, సిఎంపిఎఫ్ సిబ్బంది సీతారాం ,సత్యనారాయణ రాజు ఇతర సిఎంపిఎఫ్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## - పర్ణశాలలో జరుగుతున్న ప్రసాదం పనులను పరిశీలించిన ఈవో దామోదర్ రావు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పర్ణశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరితగతన పూర్తి చేయాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో దామోదర్ రావు ఆదేశించారు గురువారం పర్ణశాల దేవాలయాన్ని ఆయన సందర్శించారు అక్కడ ప్రసాదం పథకం ద్వారా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను



ఆయన పరిశీలించారు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అ ది. కా ం ు ల న ు గుత్తేదారును ఆదేశించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు పర్ణశాల దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అక్షరాభ్యాసం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

## కార్పొరేటర్ కేకే శీను





**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో ఈరోజు అనేక కార్యక్రమాలలో కార్పొరేటర్ కేకే శ్రీను పాల్గొన్నారు. 25వ డివిజన్లో ఉన్న నాలుగు అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు పలక బలపాలను కార్పొరేటర్ కేకే శీను అందించారు. అదేవిధంగా డివిజన్లో ఉన్న గర్భిణీలకు మహిళల సమక్షంలో శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి అంగన్వాడి తరఫున చీర పసుపు కుంకుమలు గాజులు తదితర వస్తువులు అందజేశారు. అనంతరం 25 డివిజన్ కార్పొరేటర్ కేకే శ్రీను అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో ఉన్న నాలుగు అంగన్వాడి సెంటర్లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లను ఉద్దేశించి ఎటువంటి అలసత్వం లేకుండా తమ విధులు నిర్వహించాలని అంగన్వాడి సిబ్బందిపై ఆరోపణలు వినిపిస్తే కఠిన చర్యలు తీసుకోవటానికి వెనకాడబోనని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడంలో అంగన్వాడి టీచర్లు ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కి సంబంధించిన ప్రజలు లు, సిడిపిఓ పద్మశ్రీ, సూపర్వైజర్లు, ఆర్పీలు ఏఎన్ఎం లు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 11 రోజులు చేరిన ఆర్టీసిన్ సమ్మె..

- ఈ రోజు చర్చల జరిగేన.....ప్రభుత్వంపై ఆర్టిసెన్ల ఆగ్రహం
- మా కోసం ఎవరూ లేరు".. సమ్మె ప్రాంగణంలో కార్మికుడి కన్నీళ్లు
- మమ్మల్ని వదిలేసిన యూనియన్ల,కార్మికుల్లో విస్ఫోటక ఆవేదన
- యూనియన్లు పేరుకేనా? కేటీపీఎస్ సమ్మెతో బయటపడిన వాస్తవాలు
- యూనియన్ నాయకత్వంపై కార్మికుల తిరుగుబాటు స్వరం.



**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిసెన్ కార్మికుల సమ్మె 11వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి.కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన ఈ సమ్మెకు ప్రభుత్వ స్పందన ఆలస్యమవుతుండటంతో పాటు, యూనియన్ల మద్దతు లేకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది.

**- యాజమాన్యం, ప్రభుత్వంపై ఆగ్రహం**

చర్చల పేరుతో యాజమాన్యం, సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆర్టిసెన్ కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రారంభంలోనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరినా, మొదటి దశలో చర్చలు ఫలించకపోవడంతో కార్మికులు నిరాశకు గురయ్యారు. కాగా, శుక్రవారం (ఏప్రిల్ 17) మరోసారి చర్చలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ చర్చలు ఫలిస్తాయా లేదా అన్న అనుమానాలు కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**- జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం**

అన్ని శాఖల ఆర్టిసెన్ కార్మికులు కలిసి జేఏసీగా ఏర్పడి సమ్మెను కొనసాగిస్తున్నారు. సమ్మెకు ముందే అన్ని యూనియన్ల మద్దతుతో ముందుకు వెళ్లాలని నిర్ణయించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఆశించిన సహకారం లభించలేదని వారు చెబుతున్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె కొనసాగుతున్నా, యూనియన్ల నుంచి స్పష్టమైన మద్దతు కనిపించకపోవడం గమనార్హం.

**- యూనియన్లపై అసంతృప్తి**

సాధారణ పరిస్థితుల్లో తమతో ఉంటామని చెప్పిన యూనియన్ నాయకులు, సమస్యలు ఎదురైనప్పుడు కనిపించకపోవడంపై కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా కోసం ఉన్న యూనియన్లు ఎక్క?" అనే ప్రశ్నలు కార్మికుల మధ్య వినిపిస్తున్నాయి. కొన్ని యూనియన్ నాయకులు మాత్రమే కనీస స్థాయిలో స్పందిస్తుండగా, మిగతావారు పూర్తిగా దూరంగా ఉన్నారని విమర్శలు వస్తున్నాయి.

**- సమ్మె ప్రాంగణంలో భావోద్వేగ ఘటన**

ఇటీవల కేటీపీఎస్ సమ్మె ప్రాంగణంలో ఒక కార్మికుడు కన్నీళ్లు పెట్టుకుని తన ఆవేదనను వ్యక్తం చేసిన సంఘటన చర్చనీయాంశమైంది. "ఇన్నాళ్లు యూనియన్ కోసం పనిచేశాం.. ఇప్పుడు మా కోసం ఎవరూ లేరు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు కార్మికుల్లో మరింత ఉద్వేగాన్ని రేకెత్తించాయి.

**- యూనియన్ల పాత్రపై ప్రశ్నలు**

యూనియన్లు నిజంగా కార్మికుల హక్కుల కోసం ఉన్నాయా? లేక పేరుకే ఉన్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సాధారణ సందర్భాల్లో యూనియన్ల మధ్య ఆధిపత్య పోరు కనిపిస్తుంటే, అసలు సమస్య వచ్చినప్పుడు మాత్రం నాయకత్వ లోపం స్పష్టమవుతోందని కార్మికులు అంటున్నారు.

**- భవిష్యత్ దిశపై అనిశ్చితి**

ప్రస్తుతం జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతుండగా, ప్రభుత్వం యాజమాన్యం స్పందన, యూనియన్ల వైఖరి ఆధారంగా ఉద్యమం మరింత ఉధృతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. శుక్రవారం జరిగే చర్చలు సమ్మెకు ముగింపు పలుకుతాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# జావేద్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు...




**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిసిసి సభ్యులు మహమ్మద్ జావేద్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం అత్యంత దురదృష్టకరం. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ఖమ్మం రెడ్ హిల్స్‌లోని ఉన్న ఆయన స్వగృహానికి వెళ్లి, జావేద్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహమ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి, మైనార్టీ విభాగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి, నాయకత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి....

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



తెలంగాణలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల స్థాయిలో క్రైస్తవ పాస్టర్లు, సేవకులు, విశ్వాసులు ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య కు వినతి పత్రం అందజేశారు. 2023 కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు. ఎస్సీ హోదా లేకపోవడం వల్ల విద్యా, ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏ కులానికి చెందిన వారైనా ఏ మతంలోకైనా మారవచ్చు కానీ ఎస్సీ కులానికి చెందిన వారు మాత్రం క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సి హోదాను కోల్పోవడం రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు వ్యతిరేకమే కాకుండా ఎస్సీ వర్గాలపై వివక్షకు నిదర్శనమని అన్నారు, మతం మారిన కారణంగా తమ హక్కులు కోల్పోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు సి.హెచ్. శామ్యూల్ , కార్యదర్శి పాస్టర్ నాని మోజెస్, సభ్యులు సదానందం, చంద్రమోళి, యోసేపు, ప్రమోద్, సందీప్, నెహెమ్యా, వేణుగోపాల్, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం

**చుంచుపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం చుంచుపల్లి ఎంపీడీవో సుభాషిని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుంచుపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో నాగరాజు, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, టూ టౌన్ సిఐ ప్రతాప్, ఎస్ ఐ, చుంచుపల్లి మండల ఎంపిఓ సంధ్య, ఎంఈఓ నీరజ, ఏ ఈ హౌసింగ్ , ఏ ఈ ఓ మమత ,ఏపిఎం విద్యానగర్ సర్పంచ్ శాంతి శ్రీ ,ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉపసర్పంచులు పంచాయతీ సెక్రటరీలు చుంచుపల్లి మండలం అన్ని డిపార్ట్మెంట్ల ప్రతినిధులు పాల్గొన్నారు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లులు బ్యాంకు లింకేజీలు గృహజ్యోతి మహాలక్ష్మి త్ర తదితర పదికాల అమలు లబ్ధిదారులకు ఏ విధంగా అందజేస్తున్నారు వివరించిన అధికారులు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధికారులు సెక్రటరీలు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు నెంబర్లు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్‌లో ఘనంగా ఈద్ మిలాప్

**రుద్రంపూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో ఈద్ మిలాప్ కార్యక్రమం వర్క్ షాప్, హెచ్.ఓ.డి, జే క్రిస్టఫర్ నేతృతంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి. సత్తార్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ జనరల్ మేనేజర్ ఎం నరసింహారావు, ఎస్ఓటుజి. ఎం, జీవి కోటిరెడ్డి, ఏజీఎం (ఈ ఎం) సూర్యనారాయణ రాజు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జై గట్టయ్య, డీ.జీ.ఎం పర్సనల్ జీ.వి మోహన్ రావు, ఇక్రా మోడ్రన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, విశిష్ట అతిథి అబ్దుల్ రెహమాన్ (గుంటూరు) వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టి అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి ఎం.మధు కృష్ణ, బి ఎం ఎస్, ఎస్. రామచంద్రరావు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ... పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిందని రంజాన్ మాసంలోనే రంజాన్ కు మరో పేరు ఈదుల్ ఫితర్ అని పిలవడం జరుగుతుందని అన్నారు. ఈ నెల మాసంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నెల రోజులపాటు ఉపవాసాలు ఉంటూ, ఫిత్రా, జకాత్, పేదవారికి దానధర్మాలు చేయడం జరుగుతూ ఉంటుంది, క్రమశిక్షణ దాతృతం, ధార్మిక చింతనలే ఈ రంజాన్ యొక్క ప్రత్యేకత, సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడేనని, మనుషుల మధ్య విభేదాలు మనమే సృష్టించుకున్నవేనని దేవుడు అందరికీ గాలి, నీరు, ఆహారం సమానంగా ఇస్తున్నాడని, కానీ మనుషులు మాత్రం మతాల పేరుతో విభేదాలు సృష్టించుకుంటున్నారన్నారు.



# హెచ్‌పీవీ టీకా సురక్షతమైనది

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.రామారవు**

**- ఎన్‌స్‌పి ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో అవగాహన**




**ఖమ్మం వైద్య విభాగం, ఏప్రిల్ 16(ప్రభాతవార్త):**

హెచ్‌పీవీ టీకా సురక్షతమైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారవు అన్నారు. గురువారం స్థానిక ఎన్ స్ పి ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల లో 14నుండి 15సంవత్సరాల వరకు గల బాలికలకు అవగాహనా హెచ్ వి పి టీకా పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. హెచ్‌పీవీ అనే వైరస్ ముఖ్యంగా గర్భాశయ ముఖ క్యాన్సర్ మాత్రమే కాకుండా గొంతు, యానల్ భాగం, యోని సంబంధిత ఇతర క్యాన్సర్లకు కూడా కారణమవుతుందని తెలిపారు. ఈ టీకా ద్వారా ఇటువంటి ప్రమాదకరమైన క్యాన్సర్లను పెద్ద మొత్తంలో నివారించవచ్చని వివరించారు. ముఖ్యంగా ఈ వయస్సులో టీకా తీసుకుంటే రోగనిరోధక శక్తి బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉందని, ప్రైవేట్ రంగంలో తీసుకుంటే రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయల వరకు ఖర్చవుతుందని తెలిపారు. తాజా మార్గదర్శకాల ప్రకారం ఈ టీకా ఒకే మోతాదుగా ఇస్తున్నారని, ఇది పూర్తిగా సురక్షి తమై ప్రభావవంతమైందని వివరించారు. ఈ సందర్భంగా ఇప్పటికే టీకా తీసుకున్న బాలికల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే టీకా తీసుకోవడానికి బాలికలు తల్లిదండ్రులతో కలిసి అల్పాహారం తీసుకున్న తరువాత రావాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపై చైతన్యం పెంచుకొని ముందుకు రావాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా సహకరించి ఈ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.




# మన ఆరోగ్యం మన చేతులలోనే...

**- కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు**

**- 48 డివిజన్ అంగన్వాడి కేంద్రాలలో**

**పోషణ్ పక్వాడ కార్యక్రమం**



**ఖమ్మం అర్బన్, 16ఏప్రిల్ (ప్రభాతవార్త):**

మన ఆరోగ్యం మన చేతులలోనే అని 48 వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్లో అంగన్వాడి కేంద్రాల అధ్యాపకులు మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9వ తారీకు నుండి 23 వరకు జరిగే 8 వ ఎడిషన్ జాతీయ పోషకాహార అవగాహన సదస్సును స్థానిక సారధి నగర్ రామాలయం సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు పాల్గొని అవగాహన సదస్సుకు హాజరైన పిల్లలు మహిళలు గర్భిణులను ఉద్దేశించి మాట్లాడుతూ..పోషణ్ పక్వాడ సదస్సు భారతదేశంలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి గర్భిణీలు బాలింతలు, చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 15 రోజులపాటు నిర్వహించే ఒక జాతీయ ఉద్యమమని అన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఒక ఉద్యమమని అన్నారు.నేటి జీవనశైలి ఆహారానికి అలవాటు పడి మన ఆయుష్ ను తగ్గించుకుంటున్నామని అన్నారు.ఆరోగ్యకరమైన సాంప్రదాయ ఆహార అలవాట్లను పూర్తిగా మరిచిపోయి పిన్న వయసులోనే శారీరక శక్తిని కోల్పోతునామని అన్నారు. అవసరమైన ఆరోగ్యాన్నిచ్చే చిరుధాన్యాలను స్వీకరించి మన ఆరోగ్య పరిస్థితిని కాపాడుకోవాలని,సాంప్రదాయ ఆహార అలవాట్లను పాటించాలి, జంక్ ఫుడ్ ను నివారించాలనిఅనే నినాదంతో స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో అంగన్వాడి ఉపాధ్యాయులు సుధా, భార్గవి, శ్రీలత, రమా, అరుణ, విజయ శ్రీ, స్థానిక బి ఆర్ స్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, లింగారెడ్డి, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అంశంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు హర్షణీయం

**- ప్రతి జర్నలిస్టుకు లీగల్ శిక్షణ అవసరం**

**- ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు టిఎస్ చక్రవర్తి**

**ఖమ్మం ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం హర్షణీయమని ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు టి సంతోష్ చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ప్రజాస్వామ్యంలో అభిప్రాయ స్వేచ్ఛను అణచివేయడానికి చేసే ప్రతి ప్రయత్నం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేస్తూ, ఇటువంటి చర్యలపై ప్రభుత్వాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ రుషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్ .వి. ఎన్ భట్టి ల ధర్మాసనం విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమని స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత జర్నలిస్టును అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణను మంజూరు చేస్తూ, అభిప్రాయాలను అణిచి వేయడం సరైన విధానం కాదని తేల్చిచెప్పిందన్నారు..బ ారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం అభిప్రాయ స్వేచ్ఛ ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని సుప్రీంకోర్టు మరోసారి గుర్తు చేసిందన్నారు. స్వేచ్ఛా మాధ్యమాలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, విమర్శలు పాలనలో లోపాలను సరిదిద్దే శక్తిగా పనిచేస్తాయని పేర్కొందన్నారు.

# రాష్ట్రస్థాయి విజేతను అభినందించిన ఎస్సీ డీడీ ఉపసంచాలకులు



**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త,ఏప్రిల్ 16 :**


తెలంగాణ ప్రభుత్వ ము ,షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "మహనీయుల జయంతులు...... బాబాసాహెబ్ అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం... మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం" అనే అంశంపై రాష్ట్రస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో ఎస్ సి డీ డి బాలికల వసతిగృహము కూసుమంచికి చెందిన ఎం .రమ్య.. 9వ .తరగతి. రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది. ఇద్దరు రాష్ట్ర మంత్రులు చేత బహుమతిని అందుకున్నారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుడికందుల. జ్యోతి గురువారం తన చాంబర్లో రమ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి బాలికల వసతి గృహం ఎచ్ డబ్లు ఓ జీ .వినోద , ఎం.డి .అబ్దుల్ రవూఫ్, మధిర ,ఏ.గోపీచంద్ నాయక్ గారు ,సత్తుపల్లి ఎం. వీరయ్య ,ఖమ్మం వెంగళరావు నాయక్ ,మధిర గ్రేస మ్మ ,ఖమ్మం జిల్లా సీనియర్ హెచ్ డబ్ల్యు ఓ కొత్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారి రమ్యను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి అని ఆకాంక్షించారు. అంతకుముందు కూసుమంచి వసతి గృహంలోరాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో. తృతీయ బహుమతి గెలుపొందిన రమ్య ను ఖమ్మం ఏఎస్‌సీడీవో రావుఫ్ సన్మానించారు.

# కుక్కల రాములుకి దళిత రత్న అవార్డు రావటం పట్ల హర్షం

**- ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న,**

**జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు**

**ఖమ్మం ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్కల రాములు కి దళిత రత్న అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన వేడుకల్లో దళిత రత్న అవార్డును కుక్కల రాములకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించుకునే విషయమై ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం, మైనార్టీల సమస్యలపై ముందుండి పోరాడిన వ్యక్తి మన కుక్కల రాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెచ్చు వెంకటేశ్వర్లు మాదిగ, సీనియర్ నాయకులు పొట్ట పింజిరా వెంకటరత్నం, మహిళా మండలి అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి ,పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు, ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహా, చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు ,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి

**- టౌన్ ఏసిపి రమణ మూర్తి**



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా సురక్షి త ప్రయాణం సాధ్యమవుతుందని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.రోడ్డు భద్రతపై నాలుగోవ రోజు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కు వచ్చే ఆటో, ట్రాలీ డ్రైవర్లకు, రైతులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షి త డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష ్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.



## పెండింగ్ చలనాలు వెంటనే చెల్లించాలి

**- ఎస్ఐ సురేష్**

**పినపాక, ప్రభాతవార్త,ఏప్రిల్ 16:**

వాహనాలకు సంబందించిన పెండింగ్ చాలానాలను వాహన యజమాని వెంటనే చెల్లించాలని ఇ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు.మండల పరిధిలోని సీతారాంపురం వద్ద ఏర్పాటు పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి పెండింగ్ చలానాలను ఆన్లైన్ లో పరిశీలన చేశారు.పెండింగ్ చలనాలు ఉంటే వెంటనే చెల్లించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి అని తెలియజేశారు.



కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మయ్య, సుభాష్, భద్రం, పాల్గొన్నారు.




## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 16:**

మండల పరిధిలోని బంధగిరి నగరం గిరిజనులకు పోడు భూములపై పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. గిరిజనులకు సిపిఐ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన బంధగిరి నగరం గ్రామాన్ని సందర్శించి స్థానిక గిరిజనులతో మాట్లాడారు.ఎన్నో సంవత్స రాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనాధారంగా ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డు పడుతోందని ఆరోపించారు.పోడు భూముల్లో ఫెన్సింగ్ చేయడం వలన గిరిజనులను నిరాశ్రయులుగా మారుస్తున్నారని విమర్శించారు.ఫారెస్ట్ అధికారులు గిరిజనుల సాగు భూముల్లో జోక్యం చేసుకోకూడదని హెచ్చరించారు. గిరిజనులను ఇబ్బంది పెడితే సిపిఐ పార్టీ వారి తరపున పోరాటం చేస్తుందని తెలిపారు.అనంతరం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గడ్డం మనోహరాచారి అధ్యక్షత



వహించగా, సాబీర్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ 100 ఏళ్ల చరిత్రలో అనేక ఉద్యమాలు నిర్వహించిందని,మండలంలో సిపిఐ బలమైన పార్టీగా ఉందని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని,ఈ నెల 26న మండల మహాసభను నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి,మున్న లక్షీ ్మకుమారి, పూర్ణచంద్రరావు, పత్తిపాటి నాగేశ్వరావు, పద్మనాభరాజు, దుగ్యాల సుధాకర్,తోగటి కుమార్,తోట రమేష్, బట్టా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు

**- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట అధికారి బి.రాహుల్ అన్నారు.ఆయన గురువారం కిన్నెర కల్యాణ మండపంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమీక్ష సమావేశంలోపాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనిఅన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు,ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలన్నారు.ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమనిఅన్నారు.అనంతరం 24 ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు రెండు కోట్ల 16 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, అంగనవాడి టీచర్లకు మొబైల్ ఫోన్లను అందజేశారు.తొలుత మండలంలో రహదారుల భద్రత అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేయగా మండలం లోని సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పిఓ దృష్టికి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి స్వర్ణలత లేనినా, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, అంగన్వాడీ టీచర్లు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోతులను పట్టించిన నెల్లిపాక సర్పంచ్ మండ్రు రామకృష్ణ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 16:**

నెల్లిపాక సర్పంచ్ మండ్రు వెంకట రామకృష్ణ గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉండటంతో మంకీ స్నాకర్స్ ను గ్రామపంచాయతీకి పిలిపించి బోనులు ఏర్పాటు చేసి వాటిని పట్టించారు. మొండికుంట, మల్లెలమడుగు, నెల్లిపాక తదితర గ్రామపంచాయతీలలో కోతుల సమస్య విపరీతంగా పెరిగిపోయింది. కోతుల ద్వారా గాయపడిన వారు ప్రతి ఇంటిలో ఒకరు లేకపోలేదు.పంట పొలాలను కూడా ధ్వంసం చేస్తున్నాయి. ఈ మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ రామకృష్ణ గ్రామపంచాయతీ ప్రజలతో పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు ఇచ్చినటువంటి విరాళాలతో మంకీ స్నాకర్స్ ను పిలిపించి బోనుల ద్వారా వాటిని పట్టించారు. పట్టుకున్న



కోతులను అభయారణ్యంలో వదిలేస్తామని తెలిపారు. కోతుల ద్వారా ప్రజలను రక్షి ంచడానికి కోతులను పట్టించిన మండ్రు రామకృష్ణ ను పలువురు అభినందించారు. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు కూడా తమ గ్రామాల్లో కూడా కోతుల బెడద విపరీతంగా ఉందని కోతులను పట్టించాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## దశదిన కర్మల్లో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

అశ్వాపురం మండలం లోని అమ్మెర్ల గ్రామపంచాయతీ వాస్తవ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు అనంతనేని పూర్ణచంద్రరావు సతీమణి విష్ణు ప్రియ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యం కారణం వల్ల మృతి చెందగా గురువారం విష్ణుప్రియ దశదిన కర్మల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోసిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సైరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా



లక్షి ్మ కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్,స్థానిక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువును కలిసిన ఎమ్మెల్యే పాయం

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 16:**



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తనకు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా బోధించిన గురువు ఎర్రాప్రగడ రామ్మూర్తి ఇంటిని గురువారం సందర్శించారు.తన ఇంటికి వచ్చిన శిష్యుడిని రామ్మూర్తి వృష్పగుచ్ఛంతో స్వాగతించి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం గురువు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, రానున్న మే 10న నిర్వహించనున్న రామ్మూర్తి రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు.చాలా కాలం తర్వాత గురువును కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## కళ్యాణపురం యూత్ కాంగ్రెస్ కమిటీ,సోషల్ మీడియా కమిటిల ఎన్నిక

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 16:**



అశ్వాపురం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా జక్కిడి శివ చరణ్ రెడ్డి,నియోజకవర్గ అధ్యక్షుడు సూరపరెడ్డి తరుణ్ రెడ్డి ఆదేశానుసారం కళ్యాణ పురం గ్రామ పంచాయతీ లో నూతనంగా యువజన కాంగ్రెస్ కమిటీ,సోషల్ మీడియా కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా భుక్య రవి, ఉపాధ్యక్షులుగా యన్నా సంగీతరావు, బాధవత్ కోటేశ్వరరావు సెక్రటరీ గా బానోత్ వినోద్, జనరల్ సెక్రెటరీ గంధం నవీన్, సోషల్ మీడియా సభ్యులుగా భూక్యా నరేష్ లు నియమింపబడ్డారు.ఈ సందర్భంగా మండల నాయకులు భూక్యా భద్రం,యన్నా సంగీతరావులని ఘనంగా సన్మానించారు.

## హక్కులతో పాటు బాధ్యతను కలిగి ఉండాలి

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

హక్కులతో పాటు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతను కలిగి ఉండాలని భద్రాది కుటుంబం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణంలోని అయిత కాంప్లెక్స్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి పౌరుడు డ్రైవింగ్ లైసెన్సు, వాహనం ఇన్సూరెన్స్, పొల్యూషన్,ఆర్ సి కాగితాలను కలిగి ఉండాలని,రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనం నడపవలెనన్నారు. మద్యం తాగి, డ్రగ్స్ సేవించి ఇతరుల ప్రాణాలకు హాని కలిగించే వద్దని కోరారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, సీటు బెల్ట్ లేకుండా ఎవరు ప్రయాణించకూడదని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.ఆరైవ్ ఆ లైవ్ అనేది ఒక కార్యక్రమం కాదని ఇది ఒక ఉద్యమం అని దీనిని పోలీస్ శాఖ రవాణా శాఖ సంయుక్తంగా



నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ చరణ్ సింగ్, మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య, కమిషనర్ ఎస్.గణేష్, ఎంఆర్ఓ సూర్య ప్రకాష్ రావు, ఎంపీడీవో ధన్ సింగ్, 22వ వార్డు కౌన్సిలర్ కోర్ల పాటి శివ కిరణ్, డీఎస్పీ వెంకన్న బాబు, హౌసింగ్ ఏఈ స్వాతి , సీఐలు టి. సురేష్, బత్తుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రజల దహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించిన విద్యుత్ ఏఈ బుజ్జి కన్నయ్య

**టేకులపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



వేసవిలో దాహార్తి తీర్చేందుకు తన రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీ పిండిపోల్ రామయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం జి మహేందర్ విద్యుత్ శాఖ అధికారి చేతుల మీదుగా ప్రారంభించి తన తండ్రి గారి పేరుమీద గత 25 సంవత్సరాల నుండి సేవా సంస్థ నడుపుతున్న బొమ్మనపల్లి ఏఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య బొమ్మనపల్లి మూడోసారి చిలివేంద్ర ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీరుస్తున్న పిండి పూలు రామయ్య సంస్థ విద్యుత్ ఏ ఈ బుజ్జి కన్నయ్యను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాజన్ మానవసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**- 100 మందికి భోజన వితరణ**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

సాజన్ దివ్యాంగులు, వృద్ధుల మానవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి పట్టణంలోని పలు కాలనీలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ ఫౌండర్ మరియు అన్నదాన దాత సిలివేరి యాదగిరి ఆధ్వర్యంలో, ఆయన కుమారుడు సిలివేరి అభి చంద్ర పేరుమీద 100 మందికి భోజనం వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి సహకరించిన సిలివేరి అభి చంద్ర తల్లికి ప్రత్యేక ధన్యవాదాలు






తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రజల సహకారం అవసరమని ట్రస్ట్ సభ్యులు కోరారు. ఎవరి ఇంట్లో అయినా శుభకార్యాలు జరిగినప్పుడు మిగిలిన భోజనాన్ని ట్రస్ట్‌కు అందజేస్తే, ఆహారం అవసరమైన పేదలకు వారి పేరుమీద అన్నదానం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.దివ్యాంగుల కైసాజన్ దివ్యాంగులు, వృద్ధుల మానవ సేవ ట్రస్ట్, ఇల్లందు (సీఎస్పీ బస్తి)ఫోన్: 9963832597 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



నూతనంగా తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం బుధవారం తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మలచేలక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన

**టేకులపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం ఎంపీపీఎస్ తుమ్మలచేలక పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి వాహనాలు జాగ్రత్తగా నడిపి నిండు ప్రాణాలను కాపాడుకుంటూ మన తోటి వారు ప్రాణాలు కూడా కాపాడి వారి సమాజంలో బాధ్యతయుతంగా మెలగాలని సూచించారు.



# రోడ్డు భద్రతే ప్రాణ రక్ష

**- ఎస్పీ రోహిత్ రాజు**

**- ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో డ్రైవర్లకు అవగాహన**

**- ఉచిత కంటి పరీక్షలు, హెల్మెట్ పంపిణీ...**

**ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ హక్కుల మాదిరిగానే బాధ్యతలను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇల్లందు బుధవారం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎరైవ్ ఎలైవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న చిన్న నిరక్ష్యాల్ల వల్లనే పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షి త ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిదిలో వాహనదారులకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా సంభవిస్తాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు



అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిరక్ష్యాల్లే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందనన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిరక్ష్యం చేయడం వల్లనే జరుగుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, సుదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగ్గా కనిపించకపోవడం వల్లనే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిరక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. అనంతరం ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అనంతరం మహిళా సర్పంచులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను శాలువాలతో ఘనంగా




సన్మానించారు. అనంతరం మహిళా సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అదేవిదంగా అందరి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు నేతృత్వంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పోలీస్, ఫారెస్ట్, సింగరేణి ఎస్ అండ్ పిసి, పలువురు యువతతో కలిసి ఇల్లందు పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరిండెంట్ కరంచంద్, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ఇల్లందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య, తహసిల్దార్ సూర్యనారాయణ, ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు, ఎంపీడీవో దన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ గణేష్, ప్రజా పాలన ప్రత్యేక ప్రణాళిక 99 రోజా కార్యక్రమం మండల ఇంచార్జ్, పశు వైద్యాధికారి డాక్టర్ విజయ, ఇల్లందు, టేకులపల్లి సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎంఈఓ ఉమాశంకర్, ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ అరుణకుమారి, వ్యవసాయ శాఖ ఏవో సతీష్ కుమార్, హౌసింగ్ ఏఈ ఉష, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, పోలీస్ అధికారులు, పంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం విజయవంతం

*దమ్మపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి స్తూ, ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తాగునీరు,





పారిశుధ్యం, విద్య, ఆరోగ్య రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఎంపిడిఓ రవీంద్ర రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, పంటల ఉత్పత్తి పెంపు కోసం ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని, నీటి వనరుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతు సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ అహ్మద్ సూచించారు. దమ్మపేట మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ ఎఇ రాము అన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన నివేదికలను సమర్పించారు. కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. చివరి దశలో ఉన్న ఇళ్లలో మిగిలిన పనులను ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.

## నోయిడా కార్మికులకు మద్దతుగా సిఐటియు నిరసన ర్యాలీ

*దమ్మపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

నోయిడా కార్మికులు కనీస వేతనాల పోరాటానికి మద్దతుగా దమ్మపేట సెంటర్ లో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ నోయిడా, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్ మొత్తం జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సిఆర్) లో కార్మికులు సాగిస్తున్న వీరోచిత స్వచ్ఛంద పోరాటాలపై ఉత్తరప్రదేశ్, హర్యానాలోని బిజెపి ప్రభుత్వాలు సాగిస్తున్న క్రూరమైన అణిచివేత సాగిస్తున్నదని విమర్శించారు. కార్మికుల హక్కులను అణచివేయడం ద్వారా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వ యంత్రాంగం బహిరంగంగా పనిచేస్తోందని ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, ఆదినారాయణ, ప్రసాద్, పద్మ, విజయలక్షి ్మ, ధర్మ, యుగందర్, యశోద, తదితరులు పాల్గొన్నారు.




## 99రోజుల ప్రగతి ప్రణాళికపై పట్టణ స్థాయి సమావేశం

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చైర్ పర్సన్ జూపల్లి శశికళ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ బి ఈ నాగరాజు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రజలు వెల్లడించిన సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానించనైనది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు ఆర్ పి లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా తృతీయ మహాసభలను విజయవంతం చేయండి

*తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్న తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలు ఈ నెల 20న తల్లాడలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి




బొంతు రాంబాబు, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు నల్లమోతు మోహన్‌రావు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సత్తుపల్లి డివిజన్ మహాసభలో వారు మాట్లాడుతూ మహాసభలకు 400 మంది రైతు ప్రతినిధులు, జిల్లాలో అన్ని మండలాల నుంచి 400 మంది హాజరవుతున్నట్లు వారు తెలిపారు. రైతులు, రైతు శ్రేయోభిలాషులు మహసభలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, కళ్యాణం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీకాలు ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలి..

### మండల పశువైద్యాధికారి నీలకాంత్

*కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని, మండలంలోని రైతులంతా తమపశుసంపదకు టీకాలు వేయించి, ముందస్తుగా వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి నీలకాంత్ సూచించారు. గురువారం ఈశ్వరమాధారం గ్రామంలో సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డుసభ్యుల సమక్షంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల తమ పశుసంపదకు రోగాలు రాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు, జక్కేపల్లి, ఈశ్వరమాధారం సిబ్బంది శ్రీనివాస్, స్వరూప, మహ్మద్ పాషా, సిబ్బంది, గ్రామస్తులు, వార్డు సభ్యులు మోదుగు వీరబాబు, పాల్గొన్నారు.






## కష్టపడితేనే విజయాలు సాధ్యం మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

కష్టపడి చదివితేనే విజయాలు సాధ్యమని అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు అన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో



అశ్వరావుపేట వి కే డి వి ఎస్ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో దమ్మపేట మండలం నాయుడుపేట గ్రామానికి చెందిన మల్లిశెట్టి రాంబాబు కుమార్తె మలిశెట్టి ధన తేజస్విని ఇంటర్ బైపీసీలో 440మార్కులకు గాను 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన ధన తేజస్విని మెచ్చ నాగేశ్వరావు ఆమెను అభినందించి శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టుదలతో చదివితే రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధ్యమని ధన తేజస్విని నిరూపించిందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందించారు.

## ఏఎంసీ చైర్మన్ వాసం రాణి వాకౌట్

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదికలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్ పై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ పాటించలేదని ఆరోపిస్తూ ఏఎంసీ చైర్మన్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికి అధికారుల తీరుపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వేదిక నుంచి బయటికి వెళ్లిపోయారు. ఉన్న స్థాయి కార్యక్రమాల్లో తనకు గౌరవం దక్కుతుందని, మండల స్థాయిలో అధికారులు ఒక మూలన కూర్చోబెట్టి తనను అవమానించారని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన గౌరవం దక్కలేదని ఆమె సమావేశం నుంచి వెళ్లిపోయారు.



## సుధ చారిటబుల్ ట్రస్ట్ ఆర్వంలో దుప్పట్లు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

సుధ హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దురదపాడు గ్రామంలోని పనిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న 30 మంది వృద్ధులకు దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు అయిన సుధారాణి గురువారం దురదపాడు గ్రామంలో పర్యటించి కదలలేని స్థితిలో ఉన్న వృద్ధుల ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా వారితో మాట్లాడి వారికి అందించారు. వృద్ధులను ఆదరించాలని వృద్ధాప్యం అంటే వయసు మల్లెటం కాదని అదినిలువెత్తు అనుభవాన్ని ఆమె పేర్కొన్నారు. వృద్ధులను చీత్కరించుకోకూడదని అది వారిలో ఆత్మ నూన్యతకు దారి తీస్తుందని ఆమె అన్నారు.



# రైతు భరోసా 13 కోట్లకు పైగా పంపిణీ

**30 కుటుంబాలకు కోటి 50 లక్షలు అందజేత**

**ఇందిరమ్మ ఇల్లు 96!! పురోగతి**

**విద్యార్థులకు 21 వస్తువుల కిట్టు పంపిణీ**

*కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో రైతు భరోసా కింద 14 వేల 79 మంది రైతుల ఖాతాల్లో 13 కోట్ల 10 లక్షల 73 వేలకు పైగా నగదు జమైందని బాధిత 30 కుటుంబాలకు కోటి 50 లక్షల రూపాయల రైతు బీమా కింద ప్రభుత్వం జమ చేసిందని ఎంపీడీవో శ్రీనివాస రావు మండల వ్యవసాయాధికారి అశోక్ కుమార్ ఎంఈఓ జయరాజు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి వైయస్సా ఎన్ గార్డెన్ నందు ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రజా పాలన ప్రగతి పాలన పైవివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చేయూత పింఛన్లకు సంబంధించి అర్హులైన వారి వద్ద నుండి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు తెలిపారు. మండలంలో 6, 816 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్ అందజేస్తుందన్నారు. అందులో 2733 మంది వృద్ధులకు2692 మంది వితంతువులకు1008 వికలాంగులకు పింఛన్లు వస్తున్నట్లు తెలిపారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సంబంధించి గ్రామపంచాయతీలలో నిర్దేశించిన పనులను పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి ఏవో మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేకుంటే యూరియా పంపిణీ జరగదు అన్నారు. అదేవిధంగా రైతుల పాస్ పుస్తకాలకు సంబంధించి ఫోన్ నెంబర్లు లింకు లేనటువంటి వాటిని సంబంధిత ఏ ఈ ఓల ద్వారా మార్చుకోవాలని సూచించారు. హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు మాట్లాడుతూ మండలంలో700 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని వాటిలో 125 ఇల్లు పూర్తయ్యాయని అన్నారు. అదేవిధంగా 340 ఇల్లు స్లాబులు అయ్యాయని 97 ఇల్లు స్లాబ్ వరకు వచ్చాయని. పునాదుల వరకు 69 ఇల్లు వచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా 46మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదన్నట్టు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ విద్యాశాఖ పై మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం తోపాటు 21 రకాల వస్తువులతో కిట్ అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ టీచర్లకు సహకరించాలని కోరారు. వెలుగు కు సంబంధించి ఏపీఎం పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో 1237 డ్వాక్రా సంఘాల ద్వారా 12357 మంది మహిళా సభ్యులు ఉన్నట్టు తెలిపారు. ఇన్సూరెన్స్ ద్వారా మండలంలో 11 మందికి 15లక్ష ల రూపాయలు అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా కింద ముగ్గురు సభ్యులకు 30 లక్షల రూపాయలు అందజేసినట్టు తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించి నివేదికలను చదివి వినిపించారు. దిశా కమిటీ సభ్యురాలు హేమలత మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా వేగవంతంగా పూర్తవుతున్నాయన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కారేపల్లి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, సూపరింటెండెంట్ మల్లెల రమేశ్, వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్, విద్యాశాఖ అధికారి జయరాజు, వైద్యాధికారి సురేష్, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సీడీపిఓ దయామణి, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.



# 900 రోజుల్లో ఇచ్చిన హామీలు ఏమైనావి?

**తప్పుడు కేసులు పెట్టిన వారిని వదలం**

**ముగ్గురు మంత్రులు పనితీరిపై ప్రజలు ఆగ్రహం**

**వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు వస్తున్నాయా?**

**రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ లోకి భారీ వలసలు**

**వైరా లో మాజీ మంత్రి అజయ్ కుమార్**

*వైరా టౌన్ ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)*

నాయకులు కార్యకర్తలని కలుస్తా ఉంటే నాయకులు కార్యకర్తలకు మధ్య ఉన్న సంబంధం పెరుగుతది, మంచైనా చెడైనా పంచుకోటానికి ఒక వేదిక అవుతుంది అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం వైరాలో వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మంత్రి అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ నాకు వైరా నియోజకవర్గ ఖమ్మం నియోజకవర్గం రెండు ఒకటేనని కార్యకర్తకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే వస్తా అన్నారు. ఏప్రిల్ 19 నా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం మమతా కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతుంది, ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు ఎంపీలు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఆయన అన్నారు. తొలుత ప్లీనరీ అనే అనుకున్నాం కానీ పార్టీ నాయకుల సూచనల మేరకు ఆత్మీయ సమ్మేళనంగా మార్చామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఒకే చోట కలుసుకోవడంతో మన బలం మన బలగం ఎదుటివారికి తెలుస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే చిన్నచితక పార్టీ కాదు,14 ఏళ్ళు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ స్థాపించిన పార్టీ. పది సంవత్సరాలు బ్రహ్మాండంగా తెలంగాణని పరిపాలించి ప్రజల యొక్క అవసరాలను గుర్తించి అద్భుతమైన పరిపాలనందించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు.అధికారంలో ఎల్లప్పుడూ ఎవరూ ఉండరు, అధికారం పోయినప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్త నాయకుడు అనే వాడికి కొన్ని కష్టాలు ఎదురవుతాయి. మెడలో గులాబీ కండువా చేసుకోవడానికి ఎవడు భయపడాల్సిన అవసరం లేదు గులాబీ జెండా చూస్తే గుండెల్లో వణికి పుట్టాలి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలి పోరాటం చేయాలి అన్నారు. ఖమ్మం జిల్లాలో మూడో పార్టీ ఉండదు టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటీ వచ్చే ఎన్నికల్లో ముగ్గురు మంత్రులను వారి పనితనాన్ని చూసిన ప్రజలు ఇప్పటికే విసుగు చెందారు వారిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వెలగముట్ల వద్ద నిరుపేదల ఇల్లును కూల్చితే కేటీఆర్ పెద్ద ఎత్తున వారికి అండగా ఉండి ,బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేసిందని అన్నారు. 800 మంది ఇల్లు కూలిస్తే 300 మందికి ఇల్లులు ఇచ్చారు. అందులో 150 మంది కాంగ్రెస్ వారు అని తెలిపారు. ప్యాకేజీ తో వచ్చిన రేవంత్ రెడ్డి విధానంతో పాత కాంగ్రెస్ నాయకులు సీనియర్లు ఇబ్బందులతో పార్టీని వీడుతున్నారని ఆయన తెలిపారు. అధికారం ఉందని వారి మాటలను నమ్మి తప్పుడు కేసులు పెడుతున్న అధికారులకు గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే ప్రతి ఒక్కరు కదిలి వచ్చి అండగా నిలబడాలి, కేసు పెట్టేందుకు మనలని చూసి భయపడాలని సూచించారు. నా జీవితం ఒక మైలురాయి 60 సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్కరికి అండగా ఉన్న పేదవారు అభివృద్ధికి కృషి చేశా. కొందరు మంత్రులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారు పేదల భూములను కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన కార్యకర్తల కష్టాలను సుఖాలను తెలుసుకోడై వారికి అండగా ఉండే విధంగా శాసనసభ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి హరీష్ రావు ఈ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తారు అన్నారు. రెండున్నర సంవత్సరాల వ్యవధిలో ఎన్నికలు జరగనున్నాయి ఈ రెండున్నర సంవత్సరాలు ప్రతి నియోజకవర్గంలో ప్రతి రోజు కార్యక్రమాలు చేపడుతాం మండలాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలను పెడతాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 900 రోజులు అయిపోయింది. 100 రోజుల్లో చేస్తానన్న పనులు 900 రోజులైనా కూడా చెప్పిన పనులు హామీలు అమలు చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిడ్డ పుట్టాలంటే 9 నెలలు పడుతుంది అని చిల్లర మాటలు అవి మాట్లాడకూడదు. 900 రోజులు సమయం కూడా తీసుకున్న తర్వాత కూడా నువ్వు ఏం పుట్టించలేకపోతున్నావు అంటే నిన్ను ఏమనుకోవాలి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ అన్నాడు. మహాలక్ష్మి ్మ ,2500, తులం బంగారం, స్కూటీలు రైతు భరోసా ఏమైందని ప్రశ్నించారు. వైరా ముఖ్యమంత్రి వచ్చినప్పుడు 100 కోట్ల రూపాయల నిధులు ఇస్తున్నానని చెప్పిన మాటలు ఏమైనవి ఆ నిధులు ఎక్కడ ఉన్నవి అని ప్రశ్నించారు .సీతారామ ప్రాజెక్టుపై మసి పూసి మారేడు కాయ చేశారు తప్ప నీళ్ల వైరా రిజర్వాయర్ కి వస్తున్నాయా అని అన్నారు. ముగ్గురు మంత్రులు వారి స్వాలంబన కోసం పనిచేస్తున్నారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయట్లేదని తెలిపారు.. నియోజకవర్గ పునర్విభజనపై చర్చ జరుగుతూ ఉంది , ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు 33!! రిజర్వేషన్లు కేటాయిస్తున్నారు దానికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. 19న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, బానోత్ మంజుల, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు ,వనమా విశ్వేశ్వరరావు ,పట్టణ అధ్యక్షుడు అప్పాం సురేష్, కౌన్సిలర్లు దొంతేబోయిన వెంకటేశ్వర్లు , కట్టా స్వరూప రాణి ,మాదినేని సునీత, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ,నాయకులు పోట్ల శ్రీనివాసరావు ,మాదినేని దుర్గాప్రసాద్ ,బాలాజీ,మద్దెల రవి, కామినేని శ్రీనివాసరావు కొత్త వెంకటేశ్వరరావు, నూకల వాసు, తిరుపతి శ్రీను మరికంటి శివ ఏదునూరు శ్రీను, తన్నీరు నాగేశ్వరరావు, ఆ దూరి ప్రేమ్, వల్లవి శ్రీనివాసరావు, దేవరాజు, బట్ట భద్రయ్య, అయినాల కనకరత్నం, అయోధ్య, కందుల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు భద్రత అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత

**వైరా ఎంవిఐ...వి వెంకటరమణ**

*వైరా టౌన్ ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)*

రోడ్డు భద్రత అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత అని వైరా మోటార్ వాహనాల తనిఖీ అధికారి వి. వెంకటరమణ అన్నారు. బుధవారం వైరాలోని రైతు వేదిక లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా



డ్రైవింగ్ లైసెన్సు పొందాలని అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలని. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. అదేవిధంగా 18 సంవత్సరాలు పూర్తికాని పిల్లలకు ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల అవగాహన లేకపోవడం వలన ప్రమాదాలు సంభవిస్తాయి. అందువలన పిల్లలు ఒక స్థాయికి వచ్చిన తర్వాత డ్రైవింగ్ చేయడం ప్రమాదాల నివారించడానికి చాలా వరకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. అందువల్ల పిల్లల తల్లిదండ్రులు కూడా ఆలోచించి తగు జాగ్రత్తలు తీసుకొని వారి పిల్లలకు సూచనలు ఇవ్వాలని ఎం వి ఐ వెంకటరమణ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**జిల్లా పంచాయతీ అధికారి తేజావత్ రాంబాబు ఇరిగేషన్**

**శాఖ స్పెషల్ ఆఫీసర్ బాబురావు**

*వైరా టౌన్ ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడమే మండల అధికారుల ప్రధాన లక్ష ్యమని జిల్లా పంచాయతీ అధికారి తేజావత్ రాం బాబు,ఇరిగేషన్ శాఖ స్పెషల్ ఆఫీసర్ బాబురావు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం వైరాలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కా రం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వ సేవలను సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మోలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబం ధిత అధికారులకు ఆదేశించారు. ప్రజల విజ్ఞప్తులను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలంలో పరిష్కారం చూపాలని సూచించారు.ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియో గించుకోవాలని కోరారు.మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపులో ప్రభుత్వ సహకారం కీలకమని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ సురేష్ బాబు, ఏ సి పి సారంగపాణి,ఎం వి ఐ వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి మయాన్ మంజు ఖాన్, ఎంఈఓ వెంకటేశ్వ రరావు, వెటర్నరీ డాక్టర్ రాకేష్, వైద్య అధికారులు హర్ష, ఐ బి, ఆర్ అండ్ బి మండలాధికారులు, తో పాటు సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## జెవిఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం...

**- హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్, ఏఎంసీ చైర్మన్...**

సత్తుపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:





సత్తుపల్లిజె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు విద్యార్థుల కేరింతల మధ్య వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి రెహానా కమల్ పాష ఆత్మీయ అతిథులుగా వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2018 నుండి కళాశాలలో చదివిన విద్యార్థులకు వారి వారి గ్రూపుల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి బంగారు పతకాలనుఅందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెహానా కమల్ భాష మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలంటే కష్టపడి చదవాలన్నారు. వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు కల్పనలో సింగరేణి సంస్థ ముందుంటుందని చెప్పారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేత బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కె పీర్ సాహెబ్ అధ్యాపక అధ్యాపకేతర బృందంవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కేంద్రాలు ప్రారంభించారు కొనుగోళ్ళు మరిచారు

కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని పలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కల్లూరు లోని ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జరిగిన సమావేశంలో సర్పంచులు అధికారులను ప్రశ్నించారు. ఈ విధంగా ప్రారంభించి రైతులను మోసగించారని విమర్శించారు. ప్రారంభించి నాణ్యమైన మద్దతు ధరను అందిస్తామని చెప్పి ఈ విధంగా మాయ మాటలు చెప్పి మోసగించారని అధికారులను సమావేశంలో నిలదీశారు. మండల పరిధిలోని డిసిఎంఎస్ ,ఐకెపి, సొసైటీలలో కొనుగోలు కేంద్రాలు ఆర్భాటంగా ఘనంగా గొప్పగా ప్రారంభించి చివరకు కొనుగోలులో తుస్సుమనిపించారని సర్పంచులు సభలో విమర్శించారు. ఈ విధంగా రైతులు ఎంతో కొంత ధరకు దళారులు చేతిలో పడి అమ్మేసుకుంటున్నారని సర్పంచులు సభలో ప్రశ్నించారు వెంటనే కొనుగోలు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని ఎర్రబోయినపల్లి లింగాల పాయపూరు తదితర సర్పంచులు అధికారులను డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి....

**- అన్ని శాఖలఅధికారులతో ఎమ్మెల్యే....**

సత్తుపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:





రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అధికారులకు సూచించారు. సత్తుపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఏర్పాటు చేసినఈకార్యక్రమంలోమండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు, ఉప సర్పంచులు, పాల్గొన్నారు. మండల పరిషత్ అధికారి సిహెచ్ నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయా శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గత 10 ఏళ్లలో రాష్ట్రంలో అమలు చేయని పథకాలైన, ఇందిరమ్మ గృహాలు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత విద్యుత్తు, అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ, రేషన షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, వృద్ధులకు పింఛన్లు, తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ఇందిరమ్మ ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. పై పథకాలన్నీ గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

**- అంగన్వాడీలకే స్మార్ట్ ఫోన్‌లు అందించిన ఎమ్మెల్యే..**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనలు మేరకు జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని వేల్పుల వి జేత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సత్తుపల్లి కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని 400 మంది అంగన్వాడి టీచర్లకు ఫోన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని వికలాంగుల చెందిన పదిమందికి మూడు చక్రాల మోటార్ సైకిల్ వాహనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ వాహనాలు 2024 25 లో దరఖాస్తులు చేసుకున్న వారికి మంజూరు అయ్యాయని, మరల వికలాంగులు దరఖాస్తు చేసుకుంటే ఈ 2026 27 సంవత్సరానికి అర్హులైన వికలాంగులు అందరకు మూడు చక్రాల మోటారు వాహనాలు మంజూరు చేయటం జరుగుతుందని మహిళ అభివృద్ధి అధికారిని వేల్పుల విజేత తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, కల్లూరు, ఏఎంసీ చైర్మన్లు, దోమ ఆనంద్ బాబు, భాగం నీరజా చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమలపాషా, బొంతు సుమలత వేణు, సత్తుపల్లి, కల్లూరు, సిడిపిఓలు మెహ మెహరీన్నా బేగం, నిర్మల జ్యోతి, గంగారం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రామిశెట్టి అవినాష్, ఏవో వై శ్రీనివాసరావు, ఎం ఈ ఓ,ఎన్ రాజేశ్వరరావు, సర్పంచులు కాకర్ల రేవతి, దొడ్డ రాజేంద్రప్రసాద్, మందపాటి మోనిక రెడ్డి, నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, ధారావత్ సునీత, ఉపసర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు, వార్డు మెంబర్లు కావేటి అప్పారావు ,కోలగట్ల చెన్నారావు, తదితరులతో పాటు పలువురు సర్పంచులు అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, అధికారులు అన అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## జె.యన్.టి.యు పాలకమండలి సభ్యునిగా కాటేపల్లి నవీన్ బాబు

**- ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత కాటేపల్లికి పట్టాభిషేకం**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యునిగా ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.. రెండున్నర దశాబ్దాలుగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను నడుపుతూ వేలాది మంది విద్యార్థులను ఘనాపాటీలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు 1996 నుండి ఖమ్మం కొత్తగూడెం జిల్లాలు కేంద్రంగా ప్రియదర్శిని విద్యా సంస్థలను నడుపుతూ విద్యారంగానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఇంజనీరింగ్ విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వామిని చేస్తూ జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యుడిగా నియమించటం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యారంగానికి లభించిన గౌరవం. "కృషితో నాస్తి దుర్భిక్షం" తాను నమ్మిన విలువలు, నిరంతర తపన,పట్టుదలకు శ్రమను జోడించి విద్యాసంస్థలను అభివృద్ధి చేసి తరాలను నిర్మించిన డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు జె.యన్.టి.యు పాలకమండలి సభ్యునిగా నియమితులవటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తమ హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యాసంస్థల సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్, డైరెక్టర్స్ అట్లూరి వెంకటరమణ, శ్రీరామినేని చలపతిరావుప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.గోపాల్,శ్రీ వి.రామారావు, డాక్టర్ నయీం పాషా, హెచ్,ఓడిలు డాక్టర్ యం.వెంకటేశ్వరరావు, ఐ.నరసింహారావు, డి.రమేష్, విజయలక్ష్మి,అనిత, జయమ్మ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేశారు.



## రేపు జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 18న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ ( ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి, ఖమ్మం) లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకి డిగ్రీ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి, అర్హత గల 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్‌ఆర్ నవీన్ కుమార్ సెల్ నెంబర్ 9848182135 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహ్మద్ జావేద్ మృత దేహానికి శెట్టి నివాళులు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 16(ప్రభాతవార్త):



సూర్యాపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఖమ్మం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ బాయ్ మృతి చెందడం అందరినీ తీవ్రంగా కలచివేసింది. ఈ దుర్ఘటనపై ఖమ్మం జిల్లా నాయకులు శెట్టి రంగారావు, నాంపల్లి శంకరయ్య, నరసింహారావు, ఉపేందర్ రెడ్డి, కొండలరావు ఆకుల సురేష్ తదితరులు పాల్గొని, జావేద్ గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు, ఆచార్లగూడెం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వ మని ఆయన చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధరను రైతులు పొందాలని ఆయన అన్నారు. మండలంలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధి కారి యం.రాధ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వార్డు మెంబర్ లింగం యలమంద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యానాయక్, కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ కవిత, సర్పంచ్ దుడ్డెల పవన్, ఏఈవో అరవింద్, రైతు ప్రతినిధులు అయోధ్య, కడియాల నరేష్, డీసీఎంఎస్, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలి

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డీఏ లను తక్షణమే విడుదల చేయాలనిటిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. ఈ నెల 30వ తేదీన హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు జరుగునున్న టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ పాఠశాల నందు పోస్టర్ లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు మాట్లాడుతూ ప్రభుత్వం నర్సరీ, కేజీ తరగతులను ప్రవేశపెట్టి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, పర్యవేక్షణ పోస్టులు ఎంఈఓ, డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టిపిటిఎఫ్ నిరంతరం అన్ని వేళలా పోరాటాలు చేస్తుందని ఆయన చెప్పారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న కేజీబీవీ,సర్వశిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టుకు తగ్గ వేతనం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరావు, రామారావు, సంఘం నాయకులు, ఉపాధ్యాయులు గోవిందరెడ్డి, సుజాత, సరిత, చీనా, కోటేశ్వరరావు, శంకర్, గణేష్, అజయ్ పాల్గొన్నారు.




## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జీ.శ్రీలత వెల్లడించారు. గురువారం స్థానిక గురుకుల పాఠశాల లోని తన చాంబర్ నందు విలేకరులతో ప్రిన్సిపాల్ జి.శ్రీలత మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరంకు సంబంధించి గురుకుల పాఠశాల లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు చెప్పారు. ఈ నెల 25 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. అభ్యర్థులకు



సీ.ఓఈ వృత్తి విద్యలో సైనిక్ కాలేజీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు, జూనియర్ కాలేజీలో ఎంపీసీ మొదలైన గ్రూపులలో ప్రవేశం పొందువ చ్చునని చెప్పారు. పూర్తి వివరాలకు స్థానిక గురుకుల కళాశాలను సంప్రదించాలని ఆమె కోరారు. విద్యార్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో సిపిఎం ఆందోళన, నిరసనల హోరు

**రసాభాసగా మారిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సభ**

**రైతు సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఎం నేతల నినాదాలు**

**ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అడ్డుకున్న పోలీసులు**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల పై గ్రామ సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు గురువారం నేలకొండపల్లి లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సభ కొంత రసాభాసగా మారింది. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 90 రోజుల యాక్షన్ ప్లాన్ కే పరిమితమైన ఈ సభలో రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న, వరి, కౌలు రైతుల ధాన్యం కొనుగోళ్లలో ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బస్తాలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన అధికారులకు నిరసన సెగ తగిలింది. ఒక దశలో మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి సభా వేదికపై బైఠాయించి నిరసన ఆందోళనతో నినాదాలు చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం పార్టీ చేపట్టిన ఆందోళనతో సభలో కొంత రభస నెలకొంది. సిపిఎం నేతలు చేపట్టిన నిరసన ఆందోళనతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళన చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులకు పోలీసులు నచ్చ చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సిపిఎం పార్టీ నాయకులు చేస్తున్న నినాదాలతో కొంత సేపు సభ హోరెత్తిపోయింది. ఈ సభలో మండల స్థాయి అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించుకోవాలి.

**ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి.**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16(ప్రభాత వార్త)*

ఆర్రైవ్, అలైవ్, రోడ్డు భద్రతలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో గురువారం ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం రూరల్ ఏసిపి



తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎసిపి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు.డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని, వాహనాల్లో సరైన రియర్ వ్యూ మిర్రర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో ప్రయాణికులను తీసుకెళ్ల రాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. స్కూల్ బస్ డ్రైవర్లు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, డ్రైవర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి.

**ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్.**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న పంట రికార్డు స్థాయిలో పండినా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లేమితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారికి రైతులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. పంట పండించే వరకు మాత్రమే ప్రభుత్వ హామీలు ఉంటాయని, కానీ అమ్మకాల సమయంలో రైతులను పూర్తిగా వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మొక్కజొన్న పంటను అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల రవాణా ఖర్చులు భారీగా పెరిగి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మరోవైపు మధ్యవర్తులు తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.మండలంలోని ప్రధాన గ్రామాల్లో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వమే నేరుగా పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వాలని, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులు స్పందించకపోతే రైతులతో కలిసి ఆందోళనలకు దిగుతామని మందడి ఇజ్రాయిల్ హెచ్చరించారు. రైతుల సమస్యలను ఇకపై సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ దొడ్డ గురవయ్య రైతులు పాల్గొన్నారు.



# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు

## భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆయన గురువారం కిన్నెర కల్యాణ మండపంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమీక్ష సమావేశంలోపాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవు తోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహిం చడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనిఅన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమనిఅన్నారు. అనంతరం 24 ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు రెండు కోట్ల 16 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, అంగనవాడి టీచర్లకు మొబైల్ ఫోన్లను అందజేశారు. తొలుత మండలంలో రహదారుల భద్రత అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేయగా మండలం లోని సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పిఓ దృష్టికి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి స్వర్ణలత లేనినా, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, అంగన్వాడీ టీచర్లు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డుపై జాగ్రత్తలు తీసుకోవాలి

## మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి

### ప్రత్యేకంగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**
ప్రతి ఒక్కరూ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక డీవీ గ్రాండ్ లో నిర్వహించిన ఆటో, లారీ డ్రైవర్లకు కంటి వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించటం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. దృష్టిలోపం ఉన్నవారు కళ్లద్దాలు ధరించి డ్రైవింగ్ చేయుట, కలర్ బ్లైండ్నెస్ ఉన్నవాళ్లు కలర్స్ ని గుర్తించకుండా రోడ్డుపై వాహనాలు నడిపి యాక్సిడెంట్లు చేయటం వీటన్నిటిమీద అవగాహనా కల్పించారు. తొలుత మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని పినపాక, కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం మండలాలలో ఆటోలు, లారీలు నడుపుతున్న సుమారు 200 పైచిలుకు డ్రైవర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొనగా ఈ వైద్య శిబిరంలో ముందుగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి సంజీవరావు దృష్టిలోపం నివారణ, కలర్ బ్లైండ్నెస్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సునీల్, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం సీఐ లు నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వరావు, ఎస్ఐ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన విధుల నిర్వహణతోనే సమగ్రాభివృద్ధి

### ప్రతి గ్రామాన్ని మోడల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

### కరివారిగూడెంలో తక్షణమే తాగునీటి సమస్యను తీర్చాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:
ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గీతాన్ని ఆలపించిన అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత, అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, గాంధీనగర్ సర్పంచ్ మంగులాల్, గుండెపుడి ఉప సర్పంచ్ నరేష్ లు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతం అవుతుందని అన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులను సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మోడల్ గ్రామపంచాయతీలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని మోడల్గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వినూత్న ఆలోచనలతో ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, గ్రామానికి సురక్షి తమైన మంచినీటి సరఫరా కల్పించే దిశగా మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సొసైటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. తాగునీటి సరఫరాలో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా బోర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. వేసవి కాలం మొత్తం తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఎంపీఓ తులసీరామ్, వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, వైద్యాధికారి వెంకటేశ్వర్లు, పశు వైద్యాధికారి సాయిరాం సందీప్, ఎంఈఓ జుంకీలాల్, ఏపీవో రామారావు, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాస్మిన్, ఇరిగేషన్ ఏఈ మీనా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలు పలువురు పాల్గొన్నారు.

# బృందావన్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడండి

## అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**





సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావనం బ్రిడ్జ్ మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆర్!!బి అధికారులు, సంభంధిత పోలీస్ అధికారులతో కలిసి ఆ ప్రదేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. బృందావన్ బ్రిడ్జి టర్నింగ్ పాయింట్ వద్ద భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు ఇటీవల కాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నందున, అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ సూచించారు. కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా, ఖమ్మం నుండి కొత్తగూడెం వైపుగా ప్రయాణించే వాహనదారులు ఇట్టి మూల మలుపు వద్ద తమ వాహనాల వేగాన్ని తగ్గించుకునే విధంగా చర్యలు చేపడతామని అక్కడ ఉన్న అధికారులు ఎస్పీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఆర్!!బి ఈఈ నాగేశ్వరరావు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో మంచినీటి సమస్యకు పరిష్కారం

### పైప్లైన్ పనులను పరిశీలించిన ఎంపీ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

*కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

మాదారం గ్రామంలో జరుగుతున్న పైప్ లైన్లకు సంబంధించి పనులను ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ పైపులైను ఏర్పాట్లు ఎలాంటి లీకులు ఉండదని సూచనలు చేశారు. మాదారం పంచాయతీకి పలు సమస్యలను మాదారం గ్రామ



సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఎంపీ ఓ దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో నాలుగో ఐదు వార్డులలో 30 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ తో మంచినీరు సరఫరా కాక పలు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు పైపులలో పేరుకుపోయిన తెల్ల శుద్ధ వలనా నీటి సరఫరా లో తీవ్ర అంతరాయం గమనించిన సర్పంచ్ తక్షణమే నూతన పైపులైను ఏర్పాటు చేసి మంచినీటి సమస్యకు పరిష్కరించారు. గ్రామ ప్రజల వార్డ్ మెంబర్లు సర్పంచు కు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతులాలుమంగా వాటి మెంబర్లు అజ్మీర బాలాజీ అజ్మీర్ రజిని వి భారతి అజ్మీర శారద భాను నాగేష్ పప్పు ఆపరేటర్ నాగేశ్వరరావు మల్టీపర్పస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సిబిఎస్ ఫలితాల్లో ఏకలవ్య పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత

*కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

సిబిఎస్ ఫలితాల్లో సింగరేణి మండల పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 55 మంది విద్యార్థులు హాజరు కాగా 55 మంది ఉత్తీర్ణత సాధించడం గర్వకారణంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ ఫలితాల్లో



విద్యార్థిని శ్రీహిత 68 శాతం మార్కులతో మొదటి స్థానాన్ని సాధించగా, ఎం.శివ 67 శాతం మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఇతర విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారు. పాఠశాల, ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్, హరీష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, వార్డెన్ కిలోత్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

## ప్రగతిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించండి..

### జడ్పీ సీఈవో దీక్షా రైన

*కొణిజర్ల ఏప్రిల్ 16ప్రభాత వార్త :*

గ్రామాల్లో ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి దీక్షా రైనా అధికారులకు సూచించారు. మండల పరిధిలోని లింగగూడెం రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు తీరుపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించటం తోపాటు అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గృహ జ్యోతి షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి ్మ మహాలక్ష్మి ్మ తదితర పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలన్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో ఉపేంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ అరుణ నేటిపారుదల శాఖ డీఈ గౌతమి శిల్ప మండల వ్యవసాయ అధికారి బాలాజీ ఎస్ఐ సూరజ్ ఐకెపి ఏపీఎం చిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## భగవన్నామం,ధర్మ ప్రచారానికి వాహనం అందించిన ఎమ్మెస్సార్ కన్స్ట్రక్షన్స్

### రూ.15 లక్షల విలువైన వాహనాన్ని అందించినందుకు మొగిలి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన భక్తమండలి

*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

ఎందరో మహానుభావులు అందించిన భగవన్నామాసంకీర్తనలను భారతీయ సంస్కృతి ధర్మాలను మారుమూల గ్రామా లకు చేరవేసేందుకై కామేపల్లి అవధూ తేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ కి నూతన వాహనాన్ని ఎమ్మెస్సార్ కన్స్ట్రక్షన్స్ అధినేత మొగిలి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. గత కొన్ని దశాబ్దాలుగా శి వాజీ వారి భక్త బృందం అనేక ప్రాంతాల లో రామనామ మహా మంత్రాన్ని ప్రచారం చేస్తున్న వారిని ప్రోత్సహించేందుకే వాహ నాన్ని అందించినట్లు కన్స్ట్రక్షన్స్ అధినేత మొగిలి శ్రీనివాస్ రెడ్డి గురువారం తెలిపా రు. ధర్మ ప్రచారానికి వాహనం అందించి న ఎమ్మెస్సార్ అధినేతకు భక్తమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మరింత ఉత్సాహంతో మారుమూల గ్రా మాలు సైతం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ధార్మిక ప్రచారాలు, నామ సంకీర్తనలు చే సేందుకు అవకాశం లభించిందని భక్త మండలి అధ్యక్షులు శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త కడ వెండివేణుగోపాల్, బాలాజీ, నాగేష్, మనోజ్ కుమార్, రఘు కుమార్, రమేష్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలిసిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కామేపల్లి మండల కాంగ్రె స్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మా జీ ఎంపీటీసీ లు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి గురువారం మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా పార్టీ కార్యకలాపాలతో పాటు ప్రభుత్వ పథకాల అమలు, ప్రగతికి సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డై రెక్టర్ మాలోత్ బావ్ సింగ్, నల్లమోతు వెం కట నరస య్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు



## మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం ను పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం ను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువారం పరామర్శించారు. సుందరం గ త కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతుండటంతో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు. త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఈ సందర్భంగా గోపాల్ రెడ్డిఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మండ ల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, రా మకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు భూక్యా సీతారాములు, సూదనపు కోటయ్య, మాజీ ఎంపీటీసీ లు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, న ల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనా రాయణ, నల్లమోతు వెంకట నరసయ్య, మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్, వార్డు సభ్యులు ఏనూటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, కొర్ర రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ నాయక్, గండు సాగర్, బండి వెంకట్, తంగిళ్ళపల్లి తిరుపత య్య తదితరులు పాల్గొన్నారు.




## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

### ప్రమాదాలతో మనోవేదనకు గురవుతున్న కుటుంబాలు

### టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్

*కారేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయనిరోడ్డు ప్రమాదాలు తో ఎన్నో కుటుంబాలు ప్రాణాలు కోల్పోయి మనోవేదనకు గురవుతున్నారని తెలుపుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని, అవగాహనతో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం అరైవ్ అలైవ్ రోడ్సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ బైరు గోపితో సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆటోలలో ఓవర్ లోడింగ్ లేకుండా నడుపుకోవాలని సూచించారు. తెలంగాణలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలతో అనేకమంది దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకే అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమ సందేశాన్ని ప్రతిఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. యువత సినిమాల్లో హీరోల్లాగా వాహనాలను నడుపవద్దని, వాహనాలను నడిపేటప్పుడు తమ భార్యపిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు అందరి కుటుంబాల్లోనూ విషాదాన్ని నింపాయని, ప్రతిఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ను పాటించాలని సూచించారు.




## ప్రభుత్వ పథకాలపై మండల సర్పంచులకు అవగాహన

*మానకొండూర్: ప్రభాతవార్త :*

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ లోని రైతు వేదికలో గురువారం మండలంలోని సర్పంచ్ లతో ఎంపీడీవో వరలక్ష్మి ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పురోగ తిలో ఉన్న పనులపై సమీక్ష నిర్వహించి, అమలులో ఉన్న సంక్షేమ పథకా లపై వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఈఓ టి.పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించాలని మండల సర్పంచులకు, అధికారులకు తెలిపా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.విజయ్ కుమార్, ఎంపిడిఓ వరలక్ష్మి ్మ, ఎంఈఓ శ్రీనివాస్, ఎంపిఓ సతీష్ రావు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రగతిప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు**

**స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి**

**సంక్షేమం ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి**

**కూసుమంచి మండలకేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

*కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :*

జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల"ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి ్మ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పుష్పలత, సువర్చల, ఉమా, రమాదేవి, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకాంత్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మండలవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**ప్రజా పాలనతో గ్రామాల్లో మార్పు రావాలి**

**అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించాలి**

**ప్రతి గ్రామంలో ప్రాధాన్యత ప్రకారం పనులు గుర్తించి పరిష్కరించాలి**

**రోడ్డు భద్రతతో సురక్షిత ప్రయాణం సాధ్యం**

**సీసీ కెమెరాల ఏర్పాటు పై సర్పంచులు దృష్టి సారించాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.మధుసూదన్, జెడిఎ డి.పుల్లయ్య, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై పి.శ్రీకాంత్**

*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

ప్రతి అర్హుడు కి సంక్షేమ పథకాలు అందే లా మండల అధికారులు,ఉద్యోగులు,ప్ర జా ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా ఉద్యాన అధికారి, మండల స్పెషల్ ఆఫీ సర్ ఎంవి మధుసూదన్,జిల్లా వ్యవసా య శాఖ అధికారి డి.పుల్లయ్య,ఎంపీడీ వో జీ.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాక ర్, ఎస్సై పి.శ్రీకాంత్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి పిలుపునిచ్చారు.గురువారం కామేప ల్లి రైతు వేదికలో ఎంపీడీవో జి.రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావే శంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రజా పాలనతో గ్రామాల్లో మార్పును తీసుకురా వాలని కోరారు.ప్రతి గ్రామంలో ప్రాధాన్యత ప్రకారం పనులను గుర్తించి వాటిని పరి ష్కరించాలని కోరారు.అభివృద్ధి పనుల ను శరవేగంగా నిర్వహించాలని అన్నారు.రోడ్డు భద్రతతో సురక్షి త ప్రయాణం సాధ్య మన్నారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణిం చేవారు సీట్ బెల్ట్ కట్టుకోవాలని కోరారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నా రు.గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, యువజనులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, రూ.500 రైతులకు బోనస్, మహాలక్ష్మి ్మ పథకం, కళ్యాణ లక్ష్మి ్మ పథకం, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమా ఫీ వంటి అంశాలను సమీక్షి ంచి తద్వారా సాధించిన ప్రగతి,లభించిన ప్రయోజనా లను అధికారుల వివరించడం జరిగింది. ప్రభుత్వ శాఖల వారిగా సమీక్షి ంచి పలుసలహాలు, సూచనలు కూడా చేశారు. రోడ్డు భద్రతా అంశాలపై ఎస్సై పి శ్రీకాంత్ సారథ్యంలో పోలీసులు అవగాహన కల్పించడంతోపాటు ప్రచార పత్రాలను పంపిణీ చేశారు.మండల స్థాయిలో నిర్వ హించిన ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, పి ఆర్ ఏ ఈ ఎన్.అశోక్, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, డాక్టర్ కొండూరి హరి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. నాగులు, ఏపీఎం వెంకట రామారావు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశి వరావు, జూనియర్ అసిస్టెంట్ మూడు సుజాత, హౌసింగ్ మండల ఏఈ బేబీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మి ్మ, లలితమ్మ, కృష్ణకుమారి, ఎంఈఓ జి. వెంకట్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కాగా కామేపల్లి ఉపాధి హామీ పథకం కార్యాలయంలో పనిచేస్తున్న ఓ కంప్యూటర్ ఆపరేటర్ ప్రజా ప్రతినిధుల పట్ల బాధ్యత రాహి త్యంగా వ్యవహరిస్తున్నారని లాల్య తండా మాజీ సర్పంచ్ మాలోత్ రామచంద్రనా యక్ సమావేశంలో పేర్కొన్నారు.ఈ విష యమై ఒక దశలో సంబంధిత అధికారు లను ఆయన ప్రశ్నించారు.అతనిపై చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రతినిధుల పట్ల కంప్యూటర్ ఆపరేటర్లు బాధ్యతగా వ్యవహరించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దీంతో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి మధుసూదన్ ప్రజా ప్రతినిధుల పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, ఏపీవో ను ఆదేశించారు.స్థాన చలనం కూడా చేయా లని సమావేశంలోనే వారికి ఆదేశాలను జారీ చేయడం జరిగింది.



# రైతుల ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలి..

## ప్రగతి ప్రణాళిక మండల సమావేశంలో సీపీఎం నాయకుల వినతి

*కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఐదు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్నల కౌలు రైతుల పంట ను ఎటువంటి ఆంక్షలు లేకుండా కాటాలు వేసి వారి అకౌంట్లో డబ్బులు వేయాలని, ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొంటామని నిబంధనను ఎత్తివేసి ప్రతి రైతు పండించిన ప్రతి గింజను పూర్తిగా 45 క్వింటాళ్ల వరకుకొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని విజయరామా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ప్రజాపాలన, ప్రగతి నివేదిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం నాయకులు మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఖాళీ బస్తాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనీ, మొక్కజొన్న పంట వేసి 5నెలలు అయింది, పంట నమోదు కార్యక్రమం జరిగి మూడు నెలలు అయింది, పంట వచ్చి నెల అయింది అయినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం గాని సరిపడా బస్తాలను ఏర్పాటు చేయటం కానీ ఇంతవరకు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులు ఉన్నారని వారు మెజార్టీగా ఉన్నారని తెలిసి కంప్యూటర్ చేయటంలో పూర్తి నిరక్ష ్యం చేస్తుంది. ఈరోజు 50శాతం కౌలు రైతులను భూ యజమానులు వచ్చి సంతకాలు పెడితేనే కాటాలు వేస్తాం అనటం రైతుల పట్ల ప్రభుత్వా నిరక్ష్యాన్లికి అద్దం పడుతుందన్నారు. గత ప్రభుత్వం కౌలు రైతులను విస్మరించిందని విమర్శించిన ఈనాటి ప్రభుత్వం అదే తరహాలో కౌలు రైతులని మానసికంగా ఇబ్బంది పెడుతుంది. కౌలు రైతులకు ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించలేకపోయినప్పటికీ ప్రైవేటు వ్యక్తుల ద్వారా వడ్డీకి పెట్టుబడి తీసుకొని వ్యవసాయం చేశారు. చిన్న సన్నకారు రైతులు తమకున్న ఒకటి రెండు ఎకరాలతో కుటుంబాల గడవటం కష్టంగా ఉండటంతో ఉన్న కొద్ది భూమితో పాటుగా ఒకటి నుండి 2ఎకరాలు కౌలు తీసుకొని పంటలు పండించారు. కౌలు రైతులని ఆదుకుంటానన్న ప్రభుత్వం వారు పండించిన పంటకు అనేక ఆంక్షలతోటి కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. తక్షణమే కౌలు రైతుల పంటలను ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం తరఫున విజ్ఞప్తి చేశారు. తుఫాన్ హెచ్చరికలు అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. అలాగే మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను పాక్షి కంగా ప్రారంభించారు, రిబ్బన్ కట్ చేశారు కానీ కాటాలు వేయటం మిల్లులు కేటాయించడం చేయకపోవడం తో రైతులు 15 రోజుల నుంచి ఎదురుచూస్తున్నారన్నారు. తక్షణమే వరి ధాన్యం కాటాలను ఎక్కువ కేంద్రాలలో ఎక్కువ హమాలీ ఖాతాలతోటి ప్రారంభించాలని కోరారు. మండలంలో వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 12, రూపాయల పథకాన్ని అమలు చేయాలి ఉపాధి హామీ కూలీలకు రెండుసార్లు ఫోటో దిగి విధానాన్ని ఎత్తివేయాలని, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ విషయంలో 30శాతం రైతులకు అమలు కాలేదు. వీటిని అమలు చేయాలని చాలా చోట్ల సీసీ రోడ్లు వేసి రోడ్ల పక్కన గ్రావెల్ ఏకపోవటం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అమలు చేయాలి. భూభారతి చట్టాన్ని రైతులకు త్వరితంగా అందుబాటులో తీసుకొచ్చి పాస్ పుస్తకాల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ వినతి సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కూసుపంచి మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు యడవెల్లి రమణారెడ్డి, గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి మాడు గన్యా నాయక్, నాగేశ్వరరావు, మండల నాయకులు జువ్వాజి శీను, ప్రసాద్, తదితరులు, రైతు నాయకులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి.

**ప్రజా పాలన..ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం.**

**మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్.**

*ఏన్కూరు, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదకుటుంబానికి వర్తింపజేసేలా ఉద్యోగులు..అధికారులు చొరవ తీసుకోవాలని మండల స్పెష ల్ ఆఫీసర్ రాజేందర్ అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని రైతు వేదిక భవనములో(ఎంపీడీవో) ఇన్చార్జి తుమ్మలపల్లి కృష్ణ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన..ప్రగతి ప్రణాళికపై మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సమీక్ష సమావేశం ప్రారంభంలో జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యచరణ..తెలంగాణప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు..అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు సమగ్రంగా చర్చించారు.గ్రామాభివృద్ధి అంశాలు ప్రభుత్వ పథ కాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు..ప్రజల సూచనలు అభిప్రాయాలు తదిత ర వాటిపై చర్చించారు.మండల స్థాయి అధికారులకు కేటాయించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి.. రైతు భరోసా..రైతురుణమాఫీ..ఇందిరమ్మ ఇం డ్లు..మహిళ లకు ఉచిత బస్ ప్రయాణం..చేయూత పెన్షన్లు..గృహజ్యోతి..క ళ్యాణ లక్ష్మి శ్రీ షాదీముబారక్..కొత్త రేషన్ కార్డులు..ఆత్మీయ భరోసా..చేయూ త పెన్ష న్లు ఆయా శాఖల అధికారులతో తదితర వాటి గురించి సమీక్షించి.. ఆయా శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి సంబంధిత అధి కారులు లబ్ధిదారులకు వివరించారు.అలాగే రాబోయే రోజుల్లో సంక్షేమ పథ కాల అమలు తీరును..పర్యవేక్షించే విధానాన్ని గురించి వివరించారు.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ..ప్రభుత్వ అభివృద్ధి. .సంక్షేమ కార్యక్రమాలు..గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి..ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు ఆయన ఆదేశించారు.గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి..త్రాగునీటి సరఫరా..పారిశుద్ధం..రహదారుల అభివృద్ధి..వ్యవసాయ సేవలు..పశు సంవర్ధక కార్యక్రమాలు..అంగన్వాడి సేవలు..త దితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు.ప్రజాసమస్య ల పరిష్కారంలో ఆలస్యం లేకుండా శాఖల వారిగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆయన సూచించారు.సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఇంటికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.ఈ సమావేశం ముగింపులో ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి సందేశాన్ని వివరించారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ..అందరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించా రు.ఈ సమావేశంలో ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ ,తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు,మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు,ఎంపీఓ జీవిఎస్ నారాయణ,ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ,మండల విద్యా శాఖ అధికారి నాగరాజు,ఎస్ఐ నారా బోయిన సంధ్య,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,వివిధశాఖల అధికారులు,సర్పంచులు ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి సూపర్వైజర్లు,ఇరిగేషన్,ఆర్ అండ్ బి,మిషన్ భగీరథ అధికారులు, పా ల్గొన్నారు.



## దళిత రత్న అవార్డు అందుకున్న కనకపుడి వీరస్వామి

**రవీంద్రభారతిలో ఘన సత్కారం**

**దళిత రత్న అవార్డు సేవకు కొత్త బాధ్యత**

**కనకపుడి వీరస్వామి**

**అంబేద్కర్ ఆశయాలే నా దారిబడుగు బలహీన వర్గాల**

**కోసం పోరాటం కొనసాగుతుంది**

**సేవలో మరింత దూకుడు చూపిస్తా**

*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన కనకపుడి వీరస్వామి కి ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డును ప్రధానం చేశారు.రవీంద్ర భారతిలో ఘనంగా జరిగిన కార్యక్రమం అవార్డు ప్రదానం చేశారు.ప్రభుత్వ ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్, కో కన్వీనర్ శివకుమార్ అధ్యక్షత న జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమానికి కమిటీ సభ్యులు,తెలంగాణ మాదిగ హక్కుల వ్యవస్థాపకులు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని అవార్డు అందజేశారు.సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సేవలందిస్తున్నందుకు కనకపుడి వీరస్వామి ని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి సేవా కార్యక్రమం కొనసాగిస్తున్న కనకపుడి వీరస్వామి సేవలో అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.తనపై ఉంచిన నమ్మకాన్ని కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని కనకపుడి వీరస్వామి తెలిపారు.



## మండల స్థాయి ప్రజా ప్రణాళిక సమావేశానికి గైర్హాజరైనా అధికారులు...

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16(ప్రభాత వార్త)*

తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12, 2026 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను చేపట్టింది. దీనిలో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సమావేశాలకు మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, స్థానిక సమస్యల తక్షణ పరిష్కారం, పెండింగ్ పనుల క్లియరెన్స్ చేయడం 99 రోజుల ప్రణాళికల కార్యక్రమం. 99 రోజులు10 వివిధ థీమ్‌లతో పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, సంక్షేమం, రైతు సంక్షేమం, విద్య, క్రీడలు, మహిళా(శిశు) సంక్షేమం, పర్యావరణం ఈ ప్రణాళికలు అమలు చేయాలి.!!! ..

సమావేశానికి ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు గైర్హాజరు. !!!

అయితే గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి కార్యక్రమంలో ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు మినహా మిగతా అధికారులు అందరూ హాజరయ్యారు. హాజరైన ప్రతి అధికారులు ఇప్పటివరకు ప్రజలకు అందిన ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సంబంధిత అధికారులు కొన్ని సడలింపుతో ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నిబంధనలను గురించి కూడా వివరించారు. ప్రజలు పొందిన, పొందుతున్న, పొందాల్సిన పథకాల గురించి కూడా వివరిస్తూ ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు ఏ కారణం చేత ఈ సమావేశానికి హాజరు కాలేదు కూడా సరైన కారణం అధికారులు తెలుపులేక పోయారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ చలపతి రావు, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, తహసిల్దార్ లూథర్ విల్సన్,ఏవో సీతారామరెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్, ఏపిఎం సంపత్ కుమార్, డాక్టర్ వసుంధర, పి ఆర్ ఏ ఈ ప్రఫుల్ కుమార్, హౌసింగ్ ఏఈ నవ్య, సిడిపిఓ కవిత, ఎంఈఓ శ్రీనివాసరావు, విద్యుత్ ఏఈ, ఎంపీవో ప్రధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు గేటు, నేమ్ బోర్డు వితరణ..

**ప్రధానోపాధ్యాయున్ని అభినందించిన గ్రామస్తులు**

*కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం పరిధిలోని ఎంపీపీఎస్ పూరియతండా పాఠశాలలో నూతన గేటు, పాఠశాల నేమ్ బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. లక్ష్మీనారాయణ తమ సొంత నిధుల నుండి రూ.38వేల వ్యయం




చేసి పాఠశాలకు నూతన గేటు, నేమ్ బోర్డు ఏర్పాటు చేయించడంతో గ్రామస్తులు అభినందించారు. విద్యార్థుల భద్రత, పాఠశాల అభివృద్ధి పట్ల వారి నిబద్ధతకు ఇది నిదర్శనం అని కొనియాడారు. ఈ నూతన గేటు, నేమ్ బోర్డును మండల విద్యాధికారి ఆర్. వీరస్వామి ప్రత్యేకంగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిసర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగేశ్వరరావు, కె. అనంతు, శ్రీనివాస్ గౌడ్, రాంభద్రం, సలీమా, కోటచారి, సీఆర్పి జాఫర్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ సేవలను అభినందించారు.

## సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదాం

*నెల్లికుదురు ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదామని ప్రత్యేక అధికారి మరియన్న, తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో సింగారపు కుమార్ సంయుక్తంగా కోరారు బుధవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్ లో జరిగిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" మండల సమావేశాన్ని సర్పంచులు ఉపసర్పంచులు అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు "రైసింగ్ తెలంగాణ"లో భాగంగా రాష్ట్రాన్ని మన ప్రభుత్వం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో పని చేస్తుందని తదనుగుణంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అది సాధ్యపడుతుందన్నారు పల్లెటూర్లు పట్టణాలకు పట్టుకొమ్మలు అన్న విధంగా సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రగతి సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని దానికి సరైన వేదిక మండల సభలే అని అన్నారు అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సేవలను ఒక్కొక్కరుగా వివరించారు .. కొన్ని గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపరాదు .. ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ఈ ప్రభుత్వం లో భాగస్వామ్యం అయి పై స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు కొన్ని గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ నైనాల సర్పంచ్ యాసం సంధ్యా రమేష్ అన్నారు ఎన్నికల వరకే పార్టీలు ఒకసారి ఎన్నికల అయిన అనంతరం సర్పంచులు ప్రభుత్వంలో భాగమే కనుక ఆయా గ్రామాల ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని ఏవైతే ప్రభుత్వ పథకాలు ఉన్నాయో అవన్నీ అన్ని గ్రామాల ప్రజలకు సమపాళ్లలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు నూతనంగా ఆహార భద్రత కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచులు పులి వెంకన్న, ఎదల్లా పూలమ్మ, మాదరి ప్రశాంత్, చైతన్య, రాధ, బండి శ్రీనివాస్, కొండ జనార్ధన్, గొడుగు జ్యోతి, నరసింహ, బాలకృష్ణ, అశోక్, సుజాత, మమత, ఉష,అధికారులు పి ఆర్ డి ఈ రాజశేఖర్, సిడిపిఓ కమలాదేవి, ఎంపీఈవో పద్మ, సూపర్డెంట్ నర్సింగరావు, ఎంఈఓ రామదాస్, వైద్యాధికారి రమ్య, పశు వైద్యాధికారి అశోక్,

## గుట్టయ్య గౌడ్ ను పరామర్శించిన జేఎంఎం నేతలు

*నెల్లికుదురు ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నైనాల గ్రామ మాజీ ఎంపిటిసి పెరుమాళ్ల గుట్టయ్య గౌడ్ అనారోగ్య కారణాల నిమిత్తం వరంగల్ లోని సంరక్ష హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు బుధవారం జాతీయ మాల మానాడు కార్యదర్శి ఆశోద భాస్కర్, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కందుకూరి వెంకటాద్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు

## అభివృద్ధికి సహకరించండి...

**- సిపిఐ శాఖ కార్యదర్శి రాంబాబు**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

పంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సిపిఐ గరీపేట శాఖ కార్యదర్శి భీమనబోయిన రాంబాబు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ అభివృద్ధిలో భాగంగా రోడ్డుపైకి వచ్చిన షాపులు, ప్రహరీలు, షెడ్లను తొలగించి పంచాయతీకి సహకరించాలని అన్నారు. అదేవిధంగా రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ నుండి సుజాతనగర్ మండలం ఉప్పరిగుడం వరకు డబల్ రోడ్డు విస్తరణ తో పాటు డ్రైనేజీ కూడా నిర్మించనున్నారని ఇందుకోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కోరారు. గ్రామ



అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని విన్నవించారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ దివ్య తేజ, కార్యదర్శి రోహిణిలు షాపులు ఇల్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 16:**



ప్రజా ప్రభుత్వంలో అరువులు అందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే క్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమీక్ష సమావేశనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేరేలా చేయడమే లక్ష ్యం అన్నారు.పథకాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల కొంతమంది అధికారులు సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు తమ శాఖల పరిధిలో ఉన్న పథకాలపై పూర్తిగా అవగాహన పెంపొందించుకుని, వాటిని ప్రజలకు చేరువ చేయడంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులను ఆయా శాఖల్లో అమలవుతున్న పథకాల అమలు



పరిస్థితులు,లబ్ధిదారుల వివరాలు, ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్య,ఆరోగ్యం, విద్యుత్,వ్యవసాయం, సంక్షేమ శాఖల పనితీరును సమీక్షి స్తూ, ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని అయన అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు.పేదల సంక్షేమం,విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.పథకాలను ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేసే బాధ్యత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులపై సైతం ఉందని అన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించడం వలన ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని, అందుకు ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. అనంతరం అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ తాతారావు,తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య,ఏపీవో వీరభద్రస్వామి, ఏవో వెంకటేశ్వర్లు,ఎస్ఐ సురేష్,మిషన్ భగీరథ ఎఈ ప్రవీణ్,వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం,23 గ్రామ పంచాయతీల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు,మండల ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో చలివేంద్రం ప్రారంభం

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 16:**

అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డులో గల ఎస్ బిఐ బ్యాంక్ ఎదుట గురువారం చలివేంద్రాన్ని సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులకు, ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచడమే లక్ష ్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని,ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కందిమళ్ళ శ్రీకాంత్, వార్డు సభ్యులు జరుపుల కౌసల్య, పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం.....

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

అశ్వాపురం మండల కేంద్రం లోని రైతువేదికలో గురువారం మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించ బడినది.ఈ కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ రైతుభరోసా లబ్ధిదారులు 2492 ఉండగా వారి ఖాతాలలో ఇప్పటివరకు రూ. 7కోట్లు55లక్షలు జమయ్యాయని,ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు 817 మందికి 4.05 కోట్లు మంజూరు చేయడం జరిగిందని,మహాలక్ష్మి ్మ లబ్ధిదారులు 6154 మందికి 86కోట్లు56లక్షలు,గృహలక్ష్మి ్మ లబ్ధిదారులు 7385 రూ.1.92లక్షల రూపాయలను,చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు 4657 మందికి నెలకు రూ. 1.08లక్షలు వస్తున్నాయిని,కల్యాణ లక్ష్మి ్మ/షాది ముభారక్ లబ్ధిదారులు 311 మందికి 3కోట్లు11లక్షలు చెక్కులు పంపిణీ జరిగిందని ఇందిర మహిళా శక్తి 890 సంఘాలలో వడ్డీ లేని రుణాలు 553 సంఘాలకు 23కోట్లు,ఇందిరమ్మ చీరలు 12033 ,కొత్త రేషన్ కార్డ్స్ 1105 మంది లబ్ధిదారులకు మంజూరయ్యాయని పై అంశాలపై ఆయా




శాఖల అధికారులకు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ ముత్యాల రావు,తహశీల్దార్ సూర్య ప్రకాష్, పంచాయతీరాజ్ డిఇ రాజేష్ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రంలో మండల సూపరిండెంట్ పిచ్చేశ్వరరావు,యూడీసీ పద్మావతి ,గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మణుగూరు మండలం ఆదర్శ్ నగర్ లో నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారు కల్లూరి పద్మ కుటుంబం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ సంతోష్, ఏఈ పావని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి , గణేష్ రెడ్డి, రామ్ రెడ్డి , బానోత్ లక్ష ్మణ్, కురం రవి , తిరుమలేష్, వేముల స్వరూప, గోగినేని వరలక్షి ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ స్థాయి నుంచే అవగాహన అవసరం: సీఐ మురళీ

**ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**



మీ పిల్లల ప్రవర్తన, నడవడికలను తల్లిదండ్రులు తప్పనిసరిగా గమనించాలని, సమాజంలో మార్పు గ్రామాల నుంచే ప్రారంభం కావాలని ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళీ సూచించారు. మండల కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన, గంజాయి వినియోగం మరియు రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకంగా స్పందించారు. గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామ స్థాయి నుంచే ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి గ్రామంలో నెలకు కనీసం ఒకసారి గంజాయి మరియు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మీ గ్రామం లేదా పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయం జరుగుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు గమనించినా వెంటనే తెలియజేయాలని సూచించారు.ప్రతి కుటుంబం బాధ్యతగా హెల్మెట్ ధరించే అలవాటు పెంపొందించుకోవాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని సీఐ స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందుకు ప్రజల నుంచి మంచి సహకారం లభిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఏ సమయంలోనైనా పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రమాదరహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి

**కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీలోని మెయిన్ సెంటర్లో ప్రమాదరహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఎస్సై హరిత, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలసి "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, రహదారి నియమాలను పాటిస్తూ ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.

